TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 136 | ఎడిటర్ : ఎం. రమేష్ | మంగళవారం, ఏప్రిల్ 16, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## ఎలక్టోరల్ బాండ్లపై మోడీ సుద్దులు

- అవినీతి బయటపడంతో వరుస ఇంటర్వ్యూలు
- మండిపడ్డ రాహుల్ గాంధీ

2



## లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

- 23 వరకు జ్యుడిషియల్ రిమాండ్ విధింపు
- విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ
- బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత

2



# ఎలక్టోరల్ బాండ్స్‌పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం

- నల్లధనం కట్టడికే ఈ పథకం తీసుకున వచ్చాం
- దేశ అభివృద్ధిపై నాకు ప్రత్యేక విజన్ ఉంది
- ఇడి, సిబిఐ కేసుల్లో ఎలాంటి వివక్షా లేదు
- వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు కట్టుబడి ఉన్నాం
- వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో మోడీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :

లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకు వచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు' అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు.

6



## అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన

- మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ
- జగన్ విధ్వంస పాలనతో వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్
- సలహాదారులతో రాష్ట్ర ఖజానా లూటీ
- రాజాం సభలో విమర్శలు గుప్పించిన చంద్రబాబు

2



## దోపిడీ దొంగల రాజ్యంగా జగన్ పాలన

- ఇసుక తదిర మాఫియాల రాజ్యం
- విమర్శలకు పదను పెట్టిన షర్మిల

2



## జగన్ చీకటి పాలనను తరిమి కొడదాం

- చంద్రబాబు అభివృద్ధి పాలన తెచ్చుకుందాం
- నంద్యాల ప్రచారంలో ఎమ్మెల్యే బాలకృష్ణ

నంద్యాల,ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్):



మూడు రాజధానుల పేరుతో సీఎం జగన్ రెడ్డి రైతులను నట్టేట ముంచారని హిందూ పూర్ ఎమ్మెల్యే నంద మూరి బాలకృష్ణ అన్నారు. సోమవారం నాడు నందికొట్కూరు పటేల్ సెంటర్‌లో స్వర్ణాంధ్ర సాకార యాత్ర సభ నిర్వహించారు. ఈ సభకు తెలుగుదేశం - జనసేన - బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఈ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ చీకటి పాలన కావాలో... చంద్రబాబు అభివృద్ధి కావాలో జనం ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. రాయలసీమ అన్నదాత, జలదాత నందికొట్కూరు అని చెప్పారు. సొంత బాబాయిని హత్యచేసిన వారిని జగన్ కాపాడుతున్నారని మండిపడ్డారు. తల్లిని, చెల్లిని ఇంటి నుంచి జగన్ గెంటేశాడన్నారు. లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి నిరుద్యోగుల పొట్టకొట్టారని విరుచుకుపడ్డారు. నిరుద్యోగులను మోసం చేసిన జగన్ వారికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ప్రజాసేవకే పరితపించిన దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో దేవుడుగా నిలిచారని అన్నారు. తెలుగు గంగ, హంద్రీనీవా, గాలేరు నగరి ఎన్టీఆర్‌కు మానస పుత్రికలని తెలిపారు. ఒళ్లు, కళ్లు మూసుకొని జగన్ అరాచక పాలన సాగించారని ధ్వజమెత్తారు. జగన్‌ను ఇంటికి పంపడానికి అందరూ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. శ్రీశైలం డ్యాం భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్.. ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. టీడీపీ కూటమి అధికారంలోకి రాగానే 98 జీవో బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థి జయ సూర్యను గెలిపించాలని నందమూరి బాలకృష్ణ కోరారు.

## చంద్రబాబు అండ్ కో కుట్రలు

- వారి కుట్రలకు మీ బిడ్డ అదరడు..బెదరడు
- ఒక్క రాయి వేసినంత మాత్రాన మన గెలుపును ఆపలేరు
- ఈ రాయితో మన విజయం మరింత ఖాయమైంది
- అర్జునుడిపై ఒక బాణం వేసినంత మాత్రాన కౌరవుల విజయం కాదు
- పేదలకు మేలు చేసే సంకల్పం మరింత బలపడింది
- గుడివాడ ప్రచారంలో సీఎం జగన్ ఉద్ఘాటన



6


ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

మంగళవారం । ఏప్రిల్ । 16 । 2024

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# అత్యాచారాలను కఠినంగా అణచివేయాలి

- కఠిన శిక్షలఅమలుతోనే మార్పు సాధ్యం

**అమరావతి, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

దిశ చట్టాన్ని తీసుకుని వచ్చినా లైంగిక వేధింపులు, ప్రేమదాడులు ఆగడం లేదు. అలాగే వరుస ఘటనలు ఎపిలో ఆందోళన కలిగిస్తున్నాయి. మృగాళ్ల కారణంగా ఆడపిల్లలకు భయం కలుగుతోంది. ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులు మరింత క్షోభకు గురవుతున్నారు. దిశ లాంటి ఓ పటిష్ట చట్టం తీసుకుని రావడం నిజంగా అభినందనీయం అనుకున్న వారు కూడా ఇప్పుడు భయపడేలా పరిస్థితులు దాపురించాయి. దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలకు కఠిన శిక్షలు పడేలా చూడాలని సత్వర శిక్షలు అమలు చేయాలని యావత్ దేశం కోరుకుంటున్న వేళ ,మహిళలు, బాలికలపై అత్యాచారాలు వంటి అఘాయిత్యాలకు పాల్పడితే ఉరిశిక్ష విధించేలా దిశ చట్టాన్ని రూపొందించారు. దీనిని నిర్ధారించే ఆధారాలున్నప్పుడు 21 రోజుల్లోనే తీర్పు ఇచ్చేలా చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడితే అతి త్వరగా నిందితులకు మరణశిక్ష పడేలా చట్టం తీసుకొచ్చింది. ఇటువంటి కేసుల్లో నిందితులను దోషులుగా నిర్ధారించే ఆధారాలున్నప్పుడు మూడు వారాల్లోగా అంటే 21 వర్కింగ్ డేస్ ల్లో తీర్పు వచ్చేలా క్రిమినల్ లా చట్టంలో మార్పులు చేసారు. కానీ ఇటీవలి ఘటనలు మృగాళ్లలో భయాన్ని కలిగించడం లేదని తెలిస్తోంది. ప్రేమించిన అమ్మాయి పెళ్లికి నిరకారించందనో లేక తనను ప్రేమించడం లేదనో లేకపోతే..ఒంటరి అమ్మాయిలను లేదా మహిళలను లక్ష్యంగా చేసుకుని రెచ్చిపోతున్నారు. రేప్‌లు చేయడం, హత్యలు చేయడం చాలా సులువైన పనిగా చూస్తున్నారు. మహిళలు, చిన్నారులపై నేరాల విచారణకు ప్రతి జిల్లాలోను ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్ని ఏర్పాటు చేయాలి. అత్యాచారం, యాసిడ్ దాడులు, వేధింపులు, లైంగిక వేధింపులు వంటి హింసాత్మక ఘటనల్లో నేరాల విచారణకు ప్రతి జిల్లాల్లోను ప్రత్యే కోర్టుల ఏర్పాటు ద్వారా కఠిన చర్యలకు ఉపక్రమించాలి. అంతేకాదు సోషల్ మీడియా వేదికగా బాధిత మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాలకు అడ్డుకట్టవేసేలా చట్టాన్ని రూపొందించాలి. మహిళల గౌరవానికి భంగం కలిగించేలా పోస్టింగ్‌లు పెట్టేవారిపై ఉక్కుపాదం మోపాలి. నిజానికి ఆడవాళ్లపై అకృత్యాలు జరిగిన వెంటనే ఉపశమనం కలిగే చట్టం రావాలని తల్లిదండ్రులు, ప్రతి మహిళ, చెల్లి, ప్రతి ఇంట్లోని ఆడపిల్ల ఎదురు చూస్తోంది. ఎపి ప్రభుత్వం కఠిన చట్టంతో మహిళలకు భరోసా ఇస్తోంది. అయితే చట్టాలు ఉన్నా ప్రజల్లో మార్పులు మాత్రం రావడం లేదు. దుండగులను కఠినంగా అణచివేస్తే తప్ప మహిళలకు రక్షణ ఉండదని తేలిపోయింది. కఠినంగా అణచివేత చర్యలకు ఉపక్రమించాలన్ని సర్వత్రా విజ్ఞప్తులు వస్తున్నాయి. భయం కలిగేలా పోలీసులు వ్యవహరించాలని కూడా యువతులు కోరుకుంటున్నారు.

# జగన్‌కు ఆదరణతో విపక్షాల్లో వణుకు

- రాయిదాడిపై విమర్శలు అర్థరహితం: సజ్జల

**అమరావతి, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. సీఎం జగన్‌పై జరిగిన దాడిని భద్రతా వైఫల్యం అంటున్న టీడీపీ నేతలు, ఏం వైఫల్యమో చెప్పడం లేదని మండిపడ్డారు. ఎక్కడ నింద తమపైకి వస్తుందోనని టీడీపీ భయపడుతోందన్నారు. ఎవరైనా వారిపై వారే దాడి చేయించుకుంటారా అని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో అడ్రస్ గల్లంతవుతుందని భయపడుతున్నారని అన్నారు. సీఎంపై జరిగిన దాడిపై ప్రతిపక్షాలన్నీ ఒకేలా మాట్లాడుతున్నాయన్నారు సజ్జల. సీఎంపై దాడి జరిగితే డ్రామా అనడం సరికాదని హితవు పలికారు. వైఎస్ జగన్‌కు నాటకాలు, డ్రామాలు అడటం రాదని తెలిపారు. చంద్రబాబు దాడిని ఖండిస్తున్నామంటూనే డ్రామాలు అంటున్నారని మండిపడ్డారు. అసలు ఏం మాట్లాడుతున్నాడో పవన్‌కే అర్థం కావడం లేదని దుయ్యబట్టారు. 'ప్రతిపక్షాలకు పుట్టగతులుండవని అర్థమైంది. డ్రామాలాడేవారైతే గాయాన్ని ప్రజలకు చూపించేవారు. గతంలో గానీ, ఇప్పుడు గానీ జనాలకు గాయాన్ని చూపించలేదు. డ్రామాలంటున్న వారెవరైనా రాయితో కొట్టించుకోగలారా? విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రతిపక్షాలు ప్రయతిస్తున్నారు. పవన్ కత్తితో పొడిపించుకుంటాడా? రాయితో కొట్టించుకుంటాడా? ప్రతిపక్షాల విమర్శలను వాళ్ల విచక్షణకే వదిలేస్తున్నాం' అన్నారు.

# దోపిడీ దొంగల రాజ్యంగా జగన్ పాలన

- ఇసుక తదిర మాఫియాల రాజ్యం
- విమర్శలకు పదను పెట్టిన షర్మిల

**చిత్తూరు, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల విమర్శలు కొనసాగుతూనే ఉన్నాయి. జగన్ పాలనలో రాష్ట్రం దోపిడీ రాజ్యంగా మారిందని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్ హయాంలో దొంగల రాజ్యం, రౌడీల రాజ్యం, హత్య రాజకీయాల రాజ్యంగా మారిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ఎక్కడ చూసిన మద్యం మాఫియా పెట్రేగిపోతుందని విరుచుకు పడ్డారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియాకు అడ్డు అదుపు లేదని మండిపడ్డారు. పలమనేరులో జరిగిన బహిరంగ సభలో షర్మిల మాట్లాడారు. పలమనేరు ఎమ్మెల్యేపై షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యే మాఫియా అంట కదా అని స్థానికులను అడిగారు. నియోజక వర్గంలో కనిపించర కదా..? ఓటేసి గెలిపిస్తే నెత్తి మీద టోపీ పెట్టాడన్నారు. ఇసుక, మట్టి మాఫియాకి అడ్డూ అదుపు లేదు. నదిలో ఇసుక లేకుండా మాయం చేశాడట కదా..? మళ్ళీ ఓటేస్తే పలమనేరు ప్రజలను అమ్మేస్తాడు. కౌటిల్య నదిలో ఇసుక దోచేశారు. కౌటిల్య ప్రాజెక్ట్ వైఎస్ఆర్ కట్టించారు. ప్రాజెకులో ఇసుక తవ్వేసరికి నీటి కొరత ఏర్పడింది. తాగడానికి గుక్కెడు నీళ్ళ లేని పరిస్థితి. పలమనేరుకి ఎమ్మెల్యే తాగునీటి కష్టాలు తీసుకొచ్చాడు. సాగునీరు లేదు.. తాగునీరు లేదు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ఇసుకను కూడా అమ్మేశాడు. మళ్ళీ గెలిస్తే భూములను అమ్మేస్తాడు అని' షర్మిల మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో వస్తే రూ.2 లక్షలు రైతు రుణాలు మాఫీ చేస్తాం. మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందజేస్తాం. పేద కుటుంబానికి 5 లక్షలతో పక్కా ఇల్లు నిర్మిస్తాం. రాష్ట్రానికి 10 ఏళ్ళ ప్రత్యేక హోదా కాంగ్రెస్ పార్టీ ఇస్తుంది. 2.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. మొదటి సంతకం ఉద్యోగాల భర్తీ మీద ఉంటుంది అని' షర్మిల ప్రజలకు హామీనిచ్చారు.

# ఎలక్టోరోల్ బాండ్లపై మోడీ సుద్దులు

- అవినీతి బయటపడంతో వరుస ఇంటర్వ్యూలు
- మండిపడ్డ రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్ సభ ఎన్నికలు -2024కు ముందు దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన ఎలక్టోరల్ బాండ్ల విషయంలో కాంగ్రెస్ ముఖ్యనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీపై విమర్శనాస్త్రాలు సంధించారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో పట్టుబడినందుకే ప్రధాని ఇంటర్వ్యూలు ఇస్తున్నారని రాహుల్ గాంధీ ఆక్షేపించారు. ఎలక్టోరల్ బాండ్‌లలో పేరు, తేదీ తప్పనిసరిగా ఉంటాయని, వాటి ఆధారంగా ఎప్పుడు బాండ్ ఇచ్చారో తెలుసుకోవచ్చని అన్నారు. ముందుగా దర్యాప్తు సంస్థలు చర్యలు తీసుకున్నాక నేతలు డబ్బులు సంపాదిస్తారని విమర్శించారు. ఆ తర్వాత చర్యలు ఆగిపోతాయని వెల్లడించారు. ఎన్నికల్లో నల్లధనం వినియోగంపై చాలా కాలంగా చర్చ జరుగుతోందని ఎన్నికల్లో ఖర్చును ఎవరూ కాదనలేరని ప్రధాని నరేంద్ర మోదీ ఓ ఇంటర్వ్యూలో అన్నారు. అన్ని పార్టీలు ఎన్నికల విరాళాలు తీసుకుంటాయని చెప్పారు. నల్లధనాన్ని వెలికి తీసే ప్రయత్నంలో భాగంగా ఎలక్టోరల్ బాండ్ల విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. బ్లాక్ మనీని నిర్మూలించేందుకు పెద్ద నోట్లను నిషేధించామని ప్రధాని మోదీ తెలిపారు. ఎన్నికల విరాళాలకు సుప్రీంకోర్టు రూ.20వేలు పరిమితి విధించిందని గుర్తు చేశారు. లోక్‌సభ ఎన్నికల ముంగిట సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ వ్యతిరేకమని పేర్కొంటూ ఆ పథకాన్ని కొట్టివేసింది. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు, సమాచార హక్కు చట్టానికి ఎలక్టోరల్ బాండ్లు వ్యతిరేకమని పేర్కొంది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ బాండ్లను కొనుగోలు చేసిన వారి పేర్లు, ఆ బాండ్ల విలువ, వాటిని స్వీకరించిన వారి వివరాలను వెల్లడించాలని స్పష్టం చేసింది.

# అధికారంలోకి రాగానే ఉద్యోగాల కల్పన

- మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ
- జగన్ విధ్వంస పాలనతో వెనకబడ్డ ఆంధ్రప్రదేశ్
- సలహాదారులతో రాష్ట్ర ఖజానా లూటీ
- రాజాం సభలో విమర్శలు గుప్పించిన చంద్రబాబు

**విజయనగరం, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

నిరుద్యోగులకు తక్షణమే ఉద్యోగాలు కల్పించేలా ప్రణాళిక రూపొందించామని టిడిపి అధినేత చంద్రబాబు అన్నారు. అదికారంలోకి రాగానే తొలుత చేపట్టే పని అదేనిన అన్నారు. మహిళలను ఆదుకునేందుకు కూడా తక్షణ కార్యాచరణ చేస్తామని అన్నారు. జగన్ హయాంలో విద్యుత్, నిత్యావసర ధరలు విపరీతంగా పెంచడంతో సామాన్యులు బతకలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెదేపా అధినేత చంద్రబాబు విమర్శించారు. సలహాదారుల పేరుతో ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారని మండిపడ్డారు. వారికి ఇచ్చే డబ్బుతో ప్రాజెక్టులు పూర్తి చేయవచ్చన్నారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. టీడీపీ అధికారంలోకి రాగానే 25వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేస్తాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు రూ.25 వేలు ఇస్తాం. వెనుకబడిన వర్గాలకు 50 ఏళ్లకే పింఛన్' అని చంద్రబాబు కీలక ప్రకటనలే చేశారు. 'ఉత్తరాంధ్రలో 35 సీట్లు గెలుస్తాం. టీడీపీ సభలకు ప్రజలు స్వచ్ఛందంగా వస్తున్నారు. జగన్... జే..గన్ రెడ్డి. జగన్ అబద్దాలు అద్భుతంగా చెబుతాడు. జగన్ అబద్దాలు చెప్పడంలో పీహెచ్‌డీ చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని గాలికి వదిలేశారు. జగన్ అంతా రివర్స్ పాలనే. జగన్ పాలనలో ఏపీ భ్రష్టు పట్టిపోయింది. జగన్ ఒక మానసిక రోగి' అని చంద్రబాబు ఆరోపించారు. 'జగన్‌రెడ్డిది విధ్వంస రాజ్యం. వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర కబ్జాలతో విలవిలలాడింది. నేను విశాఖను వాణిజ్య రాజధాని చేశాను. డ్రగ్స్, గంజాయి రాజధానిగా జగన్ మార్చాడు. జగన్‌కు విశాఖ మీద ప్రేమ లేదు.. ఇక్కడ సంపద మీదే ప్రేమ. ఉత్తరాంధ్రపై విజయసాయి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?. నేను రాష్ట్రంలో సంపద సృష్టించాను.. జగన్ మాత్రం తన ఇంటికి సంపద పెంచుకున్నాడు. జగన్ చెప్పేని అబద్దాలు.. చేసేవి మోసాలు. గులకరాయి పేరుతో జగన్ డ్రామాలు ఆడుతున్నారు. చేసిన నేరాలను ఇతరులపై తోయడంలో జగన్ దిట్ట' అని జగన్‌పై తీవ్ర స్థాయిలో చంద్రబాబు ధ్వజమెత్తారు. తారకరామతీర్థ సాగర్‌కు రూ.280 కోట్లు, తోటపల్లి ప్రాజెక్టుకు రూ.237 కోట్లు, వంశధార ఫేజ్-2కు రూ.420 కోట్లు, నాగావళి-వంశధార లింక్‌కు రూ.145 కోట్లు ఖర్చు పెట్టామని గుర్తు చేశారు. సీఎం జగన్ చెప్పేవన్నీ అబద్దాలనీ, చేసేవన్నీ మోసాలని ధ్వజమెత్తారు. తెదేపా అధికారంలో ఉంటే 2020లోనే భోగాపురం విమానాశ్రయం పూర్తయి ఉండేదన్నారు. ఏడాదిన్నరలోగా ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. రివర్స్ టెండరింగ్ పేరుతో ఎయిర్‌పోర్టు నిర్మాణానికి సేకరించిన భూముల్లో గొడవ పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ' గిరిజన వర్సిటీ విషయంలోనూ రివర్స్ టెండరింగ్ చేశారు. మా హయాంలో భావనపాడు పోర్టుకు టెండర్లు పిలిచా. మేం చేపట్టిన పనులు కొనసాగితే రాష్ట్రం అభివృద్ధి చెందేది. విశాఖలో వైకాపా నేతలు భూ కబ్జాలు చేశారు. మేం విశాఖను వాణిజ్య రాజధాని చేశాం. కానీ, వైకాపా ప్రభుత్వం విశాఖను గంజాయి, డ్రగ్స్‌కు రాజధాని చేసింది. ఇక్కడికి అదానీ డేటా సెంటర్, లులు, ఫ్రాంక్లిన్ టెంపుల్‌టన్ తెచ్చాను. ఎంతో కష్టపడి మెడ్‌టెక్ పార్కు తెచ్చా. వైకాపా ప్రభుత్వం వచ్చాక వాటన్నింటినీ తరిమేసింది. ఎవరి వల్ల అభివృద్ధి జరుగుతుందో ప్రజలు బేరీజు వేసుకోవాలి. జగన్‌కు విశాఖ నగరంపై ప్రేమ లేదు.. ఆస్తుల మీదే ప్రేమ. విశాఖలో విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి పెత్తనం ఏంటి?' అని చంద్రబాబు ప్రశ్నించారు. పేద ప్రజల బాగు కోసమే నా ఆవేదన. నా బాధ. జగన్ వచ్చాక ఎస్సీలు, ఎస్టీలకు అన్యాయం జరిగింది. నాపై తప్పుడు కేసులు పెట్టారు.. వేధించారు. రాళ్ల దాడి కూడా చేస్తున్నారు. నేను అరెస్టయ్యాననే బెంగతో 203 మంది ప్రాణాలు వదిలారు. ఆ కార్యకర్తల కుటుంబాలకు భువనేశ్వరి ధైర్యం చెప్పారు. ప్రజల కోసం పని చేస్తున్న వ్యక్తి పవన్ కల్యాణ్. మోదీ మూడోసారి ప్రధాని అవుతారు. అందరం కలిసి రాష్ట్రానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకొస్తాం. నా అనుభవం ఉపయోగించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తా. సంపద సృష్టించాలి.. వచ్చిన ఆదాయాన్ని సంక్షేమానికి ఖర్చు పెట్టాలి. వైకాపా పాలనలో ప్రజల ఆదాయం తగ్గింది. ఖర్చులు పెరిగాయి. కూటమి ప్రభుత్వం వస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ వేస్తా. డ్వాక్రా సంఘాల మహిళలను లక్షాధికారులను చేస్తా' అని చంద్రబాబు అన్నారు.

# చంద్రబాబు అండ్ కో కుట్రలు

- వారి కుట్రలకు మీ బిడ్డ అదరడు..బెదరడు
- ఒక్కరాయి వేసినంత మాత్రాన మన గెలుపును ఆపలేరు
- ఈ రాయితో మన విజయం మరింత ఖాయమైంది
- అర్జునుడిపై ఒక బాణం వేసినంత మాత్రాన కౌరవుల విజయం కాదు
- పేదలకు మేలు చేసే సంకల్పం మరింద బలపడింది
- గుడివాడ ప్రచారంలో సిఎం జగన్ ఉద్ఘాటన



**విజయవాడ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఎన్నికల సంగ్రామంలో తనపై చంద్రబాబు, బీజేపీ, దత్తపుత్రుడు దాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్వజమెత్తారు. అర్జునుడిపై ఒక బాణం వేసినంత మాత్రాన.. కురుక్షేత్రంలో కౌరవులు నెగ్గినట్లు కాదని అన్నారు. వైఎస్ జగన్‌పై ఒకరాయి వేసినంత మాత్రన.. మన పేదల ప్రభుత్వం గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈ స్థాయికి వారు దిగజారారు అంటే మనం విజయానికి అంత చేరువగా ఉన్నామని అర్థమన్నారు. వీళ్ల కుట్రలకు మీ బిడ్డ అదరడు, బెదరడని..ఇలాంటి దాడులతో తన సంకల్పం చెదరదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర కృష్ణా జిల్లాలో సాగుతోంది. గుడివాడ సమీపంలో నాగవరప్పాడు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడుతూ.. గుడివాడలో మహా సముద్రం కనిపిస్తుందన్నారు. మే 13న జరగబోతున్న ఎన్నికల మహా సంగ్రామంలో మంచి వైపు నిలబడిన ప్రజల సముద్రం ఇదని తెలిపారు. ఇంటింటి అభివృద్ధి కోసం 130సార్లు బటన్ నొక్కామన్న సీఎం జగన్..2 లక్షల 70 వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాల్లో వేశామని తెలిపారు. పేదల భవిష్యతు కోసం, పథకాల కొనసాగింపు కోసం పెత్తందారులతో యుద్ధానికి మీరంతా సిద్ధమా? అని ప్రశ్నించారు. ఒక్క జగన్‌పై ఎంతమంది దాడి చేస్తున్నారో మీరు చూస్తున్నారని అన్నారు. అబద్దాలు, కుట్రలు, మోసాలతో ప్రతిపక్ష నేతలంతా ఒక్కటయ్యారు. నా నుదుటి మీద వారు చేసిన గాయం. నా సంకల్పాన్ని మరింత పెంచింది. ఆ దేవుడు నాస్క్రిప్ట్ పెద్దగా రాశారు. పేదలకు ఏ మంచీ చేయొద్దన్నది కూటమి నాయకుడు చంద్రబాబు ఫిలాసఫీ. స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియారైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొదన్ని చంద్రబాబు అన్నారు. కిలో బియ్యం 2 రూ ఇవ్వొద్దని ఎన్టీఆర్‌ను గద్దె దింపింది చంద్రబాబే. స్కూల్స్‌లో ఇంగ్లీష్ మీడియం వద్దంటూ ప్రభుత్వ బడులను పాడుబెట్టింది చంద్రబాబే ఎస్సీలను, బీసీలను అవహేళన చేసింది చంద్రబాబే. విడగొట్టిన రాష్ట్రానికి ప్రత్యేక హోదా వద్దని అన్నది చంద్రబాబే. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి. అతనిపై చెప్పులు వేయించింది చంద్రబాబే అంటూ విమర్శలు గుప్పించారు. ప్రతీగ్రామంలో జగన్ మార్క్ కనిపిస్తుంది. దోచుకోవడం, దోచుకున్నది దాడుకోవడం ఇదీ చంద్రబాబుకు తెలిసిన నీతి. చంద్రబాబును నమ్మడం అంటే పులి నోట్లో తల పెట్టడమే. దేశంలోనే ఎక్కడా లేని విధంగా అవ్వాతాతలకు 3 వేల పెన్షన్ ఇస్తున్నాం. ఇంటి వద్దకే రేషన్ , 600 రకాల సేవలు ఇస్తున్నాం. లంచాలు, వివక్ష లేకుండా అందిస్తున్నాం. విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చాం. ప్రతీగ్రామంలో మనం ఏర్పాటు చేసిన 7 వ్యవస్థలు కనిపిస్తాయి. చంద్రబాబు జన్మభూమి కమిటీల పేరుతో గ్రామాలను దోచుకున్నారు. చంద్రబాబు మార్కు అంటే పచ్చ పాముల కాటు. 58 నెలల్లో అనేక రంగాల్లో విప్లవాలు తీసుకొచ్చాం అని వివరించారు. నాడు-నేడు ద్వారా వైద్య రంగంలో అనేక మార్పులు తీసుకొచ్చాం. 17 కొత్త మెడికల్ కాలేజీలు నిర్మాణంలో ఉన్నాయి. ఆరోగ్యశ్రీ కార్డుతో 25 లక్షల మేర ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తున్నాం. ఆపరేషన్ అయ్యాక విశ్రాంతి సమయంలోనూ ఆదుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియాన్ని తీసుకొచ్చాం. 35 లక్షల ఎకరాలకు శాశ్వత భూ హక్కులు కల్పించాం. మనం చేసిన మార్పులతో పెత్తందార్ల కడుపు మండుతోందని దుయ్యబట్టారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం | ఏప్రిల్ | 16 | 2024
జనరల్ న్యూస్


# నందికొట్కూరులో స్వర్ణాంధ్ర సాకార యాత్రలో పాల్గొన్న బాలకృష్ణ




**నందికొట్కూరు, ఏప్రిల్ 15(పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలోనీ పటేల్ సెంటర్లో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర సాకార యాత్రలో భాగంగా హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సోమవారం సాయంత్రం ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో పసుపు జెండా ఎగరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పిలుపునిచ్చారు. వైయస్ జగన్ దళితులకు విదేశీ విద్యను రద్దుచేసి దళిత ద్రోహిగా నిలబడ్డారని విమర్శించారు. సిద్ధం సిద్ధమంటున్న జగన్ కు దిమ్మతిరిగేలా రాబోయే ఎన్నికల్లో ప్రజలే తెలుగుదేశం ప్రభుత్వాన్ని భారీ మెజారిటీతో గెలిపించి బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయసూర్య, నంద్యాల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మాండ్ర శివానందరెడ్డి పాల్గొన్నారు.

# రెండు ఓట్లు టిడిపికి వేసి గెలిపించండి : గౌరు చరిత రెడ్డి




**ఓర్వకల్లు, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఓర్వకల్లు మండలం సోమయాజుల పల్లె,గుడుంబాయి తాండ, కాల్వ గ్రామాలలో సమస్యలు తెలుసుకుంటూ, చంద్రబాబు నాయుడు గారి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో రెండు ఓట్లు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరుతున్న పాణ్యం మాజీ ఎమ్మెల్యే పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి. కాల్వ గ్రామం నుండి పలు కుటుంబాలు వైసిపి నీ వీడి మొహమ్మద్ హుస్సేన్, గోరేకంటి ఖాసిం సా,రసూల్ ఖాన్,తో పాటు 20 కుటుంబాలు గౌరు చరితమ్మ మరియు జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరినవారు,వీరందరికీ సాదరంగా ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గారు,మండల టీడీపీ అధ్యక్షుడు డి గోవిందు రెడ్డి, టీడీపీపార్లమెంటు ఉపాధ్యక్షుడు మోహన్ రెడ్డి మండల నాయకులు మాజీ ఎంపీపీ లక్ష్మణరావు,నన్నూరు విశ్వేశ్వర రెడ్డి పాలకోలను సుధాకర్ రెడ్డి, హుసేనాపురం సర్పంచ్ పెద్ద స్వామి,మండల నాయకులు సోమాజుల పల్లె గ్రామ నాయకులు నాగమల్లేష,వెంకటరమణ సంజీవ, గుడుంబాయి తండా లక్ష్మీ నాయక్, కాల్వ గ్రామ%శీ% రజాక్ భాష,ఖాదర్ భాష,సుల్తాన్ మియా,శాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం




- **బి.సెంటరు వైసీపీ నుండి టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక**
- **కర్నూలు ఎంపీ అభ్యర్థి పంచలింగాల నాగరాజు**

**కర్నూలు, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రం అభివృద్ధి జరగాలి అంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కర్నూలు పార్లమెంట్ అభ్యర్థి పంచలింగల నాగరాజు అన్నారు.సోమవారం ఆలూరు నియోజకవర్గం దేవనకొండ మండలం బి సెంటర్ గ్రామానికి చెందిన దాదాపు 50 కుటుంబాలు వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ లోకి ఎంపీ అభ్యర్థి పంచలింగల నాగరాజు క్యాంప్ కార్యాలయం లో చేరారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలుగుదేశం అధినేత చంద్రబాబు తోనే రాష్ట్ర ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందని కియా లాంటి ఎన్నో పరిశ్రమలు స్థాపించారని అన్నారు వైసిపి వారు సంక్షేమ అంటూ నిత్యవసర సరుకులు పెంచారని కరెంటు బిల్లులు ఏడుసార్లు పెంచారని ప్రతి వస్తువుపై జగన్ టాక్స్ వేశారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆవుల జయరాము కురువ నరసప్ప,ఈరన్న, రవి,నరసింహుడు,బైశేకర్,రాజు, రామంజిని,చాకలి రామంజిని,సూరి,గంగన్న ,గఫూర్,ఉసేనప్ప, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నరు.

## అభివృద్ధిని చూసి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ని ఆదరించండి



**బేతంచర్ల, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల పరిదిలోని మండ్లవాని పల్లె గ్రామంలో సోమవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీపీ బుగ్గన నాగభూషణంరెడ్డి ,రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ బాబురెడ్డి వారు మాట్లాడుతూ మన డోన్ నియోజకవర్గం ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథు రెడ్డి చేసిన అభివృద్ధి గురించి మీకు మంచి జరిగిందాలేదా అని చూసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీ గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్టేట్ వాల్మీకి శాఖ డైరెక్టర్ మురళీకృష్ణ గారు, సర్పంచ్ యుగంధర్ రెడ్డి, గోరుమానకొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, బీసీ నాయకులు గూనీ నాగరాజు, మండల కన్వీనర్ తిరుమలేశ్వర రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ,మండ్ల వాని పల్లె ఉపసర్పంచ్ జి శ్రీనివాసులు, జి నాగేష్, ఏ సామి రెడ్డి,ఏ చిన్న సామి రెడ్డి, జనార్ధన్, ఏ నాగరాజు, జి మురళి, జి రామిరెడ్డి, సీతారామపురం కన్వీనర్ నాగరాజు, ఎం గోపాల్, టి ఎర్రన్న, చెట్ల రాజు, మండ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**పత్తికొండ, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

అగ్ని ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పత్తికొండ అగ్నిమాపక అధికారి దినకర్ బాబు తెలిపారు.సోమవారం రాజీవ్ నగర్ లో ప్రజలకు అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు.అగ్ని ప్రమాదాల్లో ప్రాణ,ఆస్తి నష్టాల నివారనే ధ్యేయంగా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మాన్ వెంకటేశ్వర్ రెడ్డి,సూర్య ప్రకాష్, చంద్రమోహన్, వీరాంజనేయులు ఉన్నారు.

## కుంచెతో కలల ప్రపంచాన్ని సృష్టించేవాడే కళాకారుడు



**నెక్కొండ, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

నేటి ఆధునిక ప్రపంచం లో కుంచెతో వ్యక్తుల ప్రతిబింబాలను చిత్రీకరించి రంగుల ప్రపంచాన్ని సృష్టించి అందులో విహరించేవాడే కళాకారుడని వరల్డ్ ఆర్ట్స్ డే సందర్భంగా నెక్కొండలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్టిస్ట్ కాలువచర్ల రఘు, ఈదునూరి సాయి కృష్ణ, లు అన్నారు. కుంచెతో మెము వేసే చిత్రాలు, అన్ని మతాలవారు పూజించే దేవుళ్ళ విగ్రహాలను ఆ విగ్రహాల నుండీ తేజస్సు ఉట్టిపడే లా తీర్చిదిద్దే కుంచె మాదని ,మా కుంచె మేము అన్ని మతాల దేవుళ్లను మా ఉంచే తో మేము స్పర్శిస్తామని ఇది ఒక వరముగా మేము భావిస్తున్నామని వారన్నారు.వ్యాపారాల ప్రకటనలు, రాజకీయ పార్టీల గుర్తుల ప్రకటనలతో వారి జీవితాలు ఒక మెలుగు వెలుగుతాయి కానీ కళాకారుల మైన మమ్మల్ని ఏ ప్రభుత్వాలు, ఏ ప్రజా ప్రతినిధి ,ఏ అధికారి , పట్టించుకోకుండా ఎలాంటి ప్రోత్సాహం చేయూత,ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయి, కానీ కుంచె ను నమ్ముకున్న మాకు ఆ కుంచే జీవనాధారం అవుతున్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఏదో జరుగుతుంది ?

**నేక్కొండ, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట డివిజన్ పరిధిలో గల మండలాల్లో అధికారులకు మద్యం పై అంత మమకారం ఎందుకో అని ప్రజలు ముక్కున వ్రేలు వేసుకుంటున్నారు. వైన్స్ షాపుల ప్రోత్సహామా .. బెల్ట్ షాపుల నిర్వహకమా, అడ్డు అదుపు లేదు... అపేవారు అసలే లేరు. నేక్కొండ నర్సంపేట డివిజన్ పరిధిలోనే అతి పెద్ద మండలం గా గుర్తింపు వున్న చెప్పుకోవడానికి సున్న అన్నట్టుగా వుంది మద్య నిషేధం,మండలంలో 39 గ్రామ పంచాయతీలు వున్న మద్య నిషేధం యే ఒక్క గ్రామంలో కుడా లేదు అనే విషయం బాధాకరం గా వున్న అధికారులకు మాత్రం మాకేం సంబంధం అన్నటుగా వుంది అని విమర్శలు వస్తున్న వినపడ నట్టు కల యపన చేస్తున్నారు. అక్రమంగా బెల్ట్ షాప్ ల ద్వారా జోరుగా మద్యం అమ్మకాలు జరుగుతున్న .. రోజు రోజుకు గ్రామాల్లో బెల్ట్ షాప్ల పెరుగుతున్న రోజు రోజు కు మద్యానికి బానిసై గురి అవుతున్నారు. అయినా పలు పత్రికలో ప్రచురించిన కొన్ని గ్రామాల్లో నే మెరుపు దాడులు జరిపి చేతులు దుల్పుకుంటున్నారు అని పెద్ద ఎత్తున విమర్శలు, అరోపణలు వస్తున్న మాకేం వినపడవు అన్నట్టుగా వుంది అధికారుల పని తీరు. సంపూర్ణ మద్య నిషేధం లేదు, మద్య రహిత గ్రామాలుగా ఏర్పాటు చేయటం లేదు,ఆని అరోపణలు వస్తున్నాయి.

**ఏదో జరుగుతుంది ?**

గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహణ అక్రమం ఆని తెలిసిన గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వార మద్యం విక్రయం చట్ట విరుద్ధం అని తెలిసిన మెరుపు దాడులతో రిజిష్టర్ తనికీలతో కాల యాపన చేస్తున్నారు అంటు బహిర్గతంగా అరోపణలు వస్తున్నాయి.

**బెల్ట్ షాపుల నిషేధం కల యేనా..?**

మండలంలో యే ఒక్క గ్రామంలో మద్యం దొరకని గ్రామం లేదు, పుట్ట గొడుగులు లా పుట్టు కోస్తున్న ఆపలేని స్థితిలో ఆ అధికారులు. బెల్ట్ షాప్ ల నిషేధం ఒక కల. గానే వుంటుందా... అంటూ ఆరోపణలు వస్తున్నాయి.



# నూతన బస్ సర్వీస్ నీ ప్రారంభించిన ప్రసన్న లక్ష్మీ



**నర్సంపేట, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట టు నిజామాబాద్ నూతన బస్ సర్వీస్ ప్రారంబంచేసిన నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మీ సిఐ భవాని, నర్సంపేట పట్టణానికి చెందినటువంటి వరంగల్ జిల్లా హైర్ బస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పదో వార్డు కౌన్సిలర్ నాగిశె ట్టి పద్మ ప్రసాద్ కు చెందినటువంటి నర్సంపేట్ టు నిజామాబాద్ నుతన ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్యూరిటీ వీరారెడ్డి, నాగిశెట్టి ప్రవీణ్, కొమురయ్య ,వినిత్, డిపో సిబంది తదితరులు పాల్గొన్నారు.

# ఈవోనీ సన్మంచిన ప్రభాకర్



**నర్సంపేట, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

గీసుగొండ మండలం లోని ప్రముఖ శ్రీ కొమ్మాల నరసింహ స్వామి జాతరను విజయవంతం చేసిన ఈవో శేషగిరికి,ప్రధాన పూజారి రామాచారి కి జిల్లా కాంగ్రెస్ నాయకులు సాయిలి ప్రభాకర్, చాడ కొమరారెడ్డి లు సన్మానించారు, జాతరను విజయవంతం చేసిన పోలీసు అధికారులకు, కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులకు, పంచాయతీరాజ్ అధికారులకు, హెల్త్ డిపార్ట్మెంట్ వారికి, అన్ని డిపార్ట్మెంట్ల కి ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదములు తెలియజేశారు.గత తొమ్మిది ఏళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఆని అలాంటిది ప్రధానంగా ఎన్నడు లేని విదంగా గెలిచిన రెండు నెలలకే స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కోటి 30 లక్షలతో భక్తులకు రోడ్లు, టాయిలెట్స్,మంచినీటి వసతులు, వివిధ పనులు ఏర్పాటు చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు జాతరపై ఎమ్మెల్యే దృష్టి పెట్టి విజయవంతం చేశారు ఆని భక్తులు సంతోషంతో సకల సౌకర్యాలతో భగవంతుని దర్శనం చేసుకొని సంతోషంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని చాడ కొమరారెడ్డి, సాయిలి ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్ నాయక్, కమిటీ డైరెక్టర్లు కందికొండ రాజు లద్దియ రాజు, చెవుల నాయక్, వీరేందర్, మండల నరేష్, యార రాజిరెడ్డి, శ్రీనాథ్ తదితర డైరెక్టర్లు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలపై సమాధానం ఇవ్వండి

- రైతులకు ఇచ్చిన హామీల సంగతి ఏమయ్యింది
- బిజెపి రైతు దీక్షలో కిషన్ రెడ్డి ప్రశ్నలు

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

భారాస హయాంలో రైతులకు అన్నివిధాలుగా అన్యాయం జరిగిందని కేంద్ర మంత్రి, తెలంగాణ భాజపా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతలను నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. హైదరాబాద్ బిజెపి కార్యాలయంలో నిర్వహించిన రైతు దీక్షలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్‌కు ఓటేస్తే మురికిలో వేసినట్టేనని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. రైతులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దీక్ష చేపట్టామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయడంతో పాటు రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు, వరికి రూ.500 బోనస్, పంట నష్టపోయిన రైతులకు రూ.25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌కు ప్రస్తుతం లీడర్ లేదని, వాళ్ల కూటమికి టెంట్ లేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ వచ్చినా, సచ్చినా పోయేదేంలేదని ఆయన చురకలంటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతోపాటు మేనిఫెస్టో పేరుతో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చినట్లు గుర్తు చేసిన ఆయన.. వెన్నుపోటు పొడవడమే ఇందిరమ్మ రాజ్యమా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి కార్యాచరణ చేస్తారో చెప్పాలి. దళిత బంధు, గిరిజన బంధు పేరుతో కేసీఆర్ వెన్నుపోటు పొడిచారు. గత భారాస సర్కారు అడుగు జాడల్లోనే ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోంది. రూ.2 లక్షల రుణ మాఫీ చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేసింది. బ్యాంకులు అన్నదాతలకు కొత్త రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో దళారుల వద్ద అధిక వడ్డీకి డబ్బులు తీసుకుని వ్యవసాయం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డికి దిల్లీకి వెళ్లడంలో ఉన్న శ్రద్ధ.. ధాన్యం కొనుగోలులో లేదు. ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఎప్పుడు ఇస్తారు? పాత గ్యారంటీలు పక్కన పెట్టి తుక్కుగూడలో కొత్త గ్యారంటీలు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాహుల్ గాంధీ మరిచిపోయారా? వరికి రూ.500 బోనస్ ఒక్క రైతుకైనా ఇచ్చారా? కాంగ్రెస్ హయాంలో ఎరువులను బ్లాక్‌లో కొనేవారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్ట వేశారు. ప్రస్తుతం ప్రతి రైతుకు కావాల్సినంత యూరియా అందుబాటులో ఉంది‘ అని కిషన్‌రెడ్డి అన్నారు.

# ఏప్రిల్ 18వ తేదిన నోటిఫికేషన్ విడుదల





- అదే రోజు ఉదయం 11గం.ల నుండి నామినేషన్లు స్వీకరణ
- జిల్లా కలెక్టర్ /జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన

**కర్నూలు, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 18వ తేదిన నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, అదే రోజు ఉదయం 11గం.ల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ఫార్మ్ లను ఈరోజు సాయంత్రం నుండి ఇవ్వడం జరుగుతుందని, రాజకీయ పార్టీ ప్రతినిధులు వచ్చి ఫలానా అభ్యర్థి కోసం ఫార్మ్ తీసుకొని వెళ్తున్నామని సంతకం చేసి తీసుకొని వెళ్లాలన్నారు. ఏప్రిల్ 18వ తేది ఉదయం గం.ల నుండి మ.3గం.లలోపు పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు.. నామినేషన్ల వేయడానికి వచ్చే వారి వాహనాలను రెండు వందల మీటర్ల దగ్గరే ఆపి వేయడం జరుగుతుందన్నారు. అభ్యర్థితో పాటు నలుగురు వ్యక్తులకు మాత్రమే నామినేషన్ వెయ్యడానికి అనుమతి ఉంటుందన్నారు. పబ్లిక్ హాలిడేల్లో, ఆదివారం రోజున నామినేషన్లు స్వీకరించడం జరగదని కలెక్టర్ వివరించారు.. ఈ నెల 12వ తేదిన ఈవిఎంల రాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేసి, ఈవీఎంలను అన్ని నియోజకవర్గాలకు పంపడం జరిగిందన్నారు.. ఆయా నియోజక వర్గాల్లో ఈవిఎంలను సిసి కెమెరాల పర్యవేక్షణలో భద్రత మధ్య ఉంచడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు వచ్చే నెల 2వ తేది నుంచి 5వ తేది వరకు ఈవిఎంలను కమీషనింగ్ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా బ్యాలెట్ యూనిట్ మీద బ్యాలెట్ పేపర్లు అతికించడం, వివిప్యాట్స్ లో సింబల్స్ లోడ్ చేయడం, పనిచేస్తున్నాయా లేదా అని చెక్ చేసి సంబంధిత పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందన్నారు.. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా పాల్గొనాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఈ రోజు చివరి రోజు అని, ఇప్పటి వరకు 14వేల వరకు దరఖాస్తులు రావడం జరిగిందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఎసెన్షియల్ సర్వీసెస్, ఎన్నికల్లో విధుల్లో పాల్గొనే ఉద్యోగులకు వర్తిస్తుందని, అయితే ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఉద్యోగుల చేతికి ఇవ్వడం జరగదన్నారు.. పోస్టల్ బ్యాలెట్ ను పోస్ట్ లో పంపించే పద్ధతి ఉండదన్నారు.. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్రమంతా ఇదే విధానం అమలు కానుందన్నారు. ప్రతి ఆర్ఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ఫెసిలిటేషన్ కౌంటర్లోనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాలన్నారు...ఈ మేరకు ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ లో పనిచేసే వారికి మాత్రమే పోస్టు ద్వారా రావడం జరుగుతుందన్నారు. హెూమ్ ఓటింగ్ కు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు రాలేని వారు ఎంత మంది అనేది ఒక అంచనాకు రావడం జరిగిందని, అందుకు సంబంధించిన ఫార్మ్ ల ను ఏప్రిల్ 18వ తేది నుంచి 21వ తేది వరకు బిఎల్ఓల ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుంది తప్ప ఇతరులు ఇచ్చే ఫార్మ్ ను గుర్తించబోమన్నారు.. వీరి కోసం వారి ఇంటి వద్దే ఓటింగ్ కంపార్ట్మెంట్ ఏర్పాటు చేసి ఓటు హక్కు కల్పించడం జరుగుతుందని, సదరు ఓటు హక్కును వినియోగించుకునే వారు ఎంత మంది అన్న వివరాలను కూడా రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద 60 సం.లు పైబడిన వారు, విభిన్న ప్రతిభావంతులు, గర్భిణీ స్త్రీలు క్యూ ల్లో నిలబడకుండా త్వరితగతిన వారి ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. అదే విధంగా మే 10వ తేదిలోపు ఓటర్ స్లిప్స్ లను మేమే పంపిణీ చేస్తామని కలెక్టర్ తెలిపారు... అనధికారికంగా ఓటర్ స్లిప్ లను పంపిణీ చేయకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ స్టేటస్ లు, ఇంస్టాగ్రామ్, ఫేక్ బుక్, యూట్యూబ్, ఎలక్రానిక్ మీడియా, కేబుల్ టీవీల్లో స్క్రోల్స్, సినిమా హాళ్లలోనూ, ప్రైవేట్ ఎఫ్ఎం రేడియోలలో, ఎలక్ట్రానిక్ పత్రికలలో రాజకీయ ప్రకటనల ప్రసారానికి, అలాగే మొబైల్ నెట్వర్క్ లో బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లకు అభ్యర్థులు స్టేట్ ఎంసిఎంసి లేదా జిల్లా ఎంసిఎంసి నుండి ప్రీ సర్టిఫికేషన్ తప్పనిసరిగా తీసుకోవాలని కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. కలెక్టరేట్ లోని సీపీఓ కార్యాలయంలో ఎంసిఎంసి సెల్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ మధుసూదన్ రావు,.ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రెసిడెంట్ మొహమ్మద్ అక్బర్ హుస్సేన్, బిఎస్పీ పార్టీ జిల్లా ఇంఛార్జి జి.అరుణ్ కుమార్, బిజెపి స్పోక్స్ పర్సన్ సాయి ప్రదీప్, సిపిఐ పార్టీ జిల్లా సెక్రటరీ మెంబర్ కె.వి.నారాయణ, టిడిపి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ ఎల్వీ ప్రసాద్, వైఎస్ఆర్సిపి జిల్లా సెక్రెటరీ ఎస్.రాజేష్ బాబు, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రతిఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అగ్నిమాపక సేవల శాఖ అధికారులు సోమవారం సైబరాబాద్ సీపీ ఆఫీసులో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను, గోడప్రతులను సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, ఐపీఎస్., ఆవిష్కరించారు. ఈ సందార్భంగా సీపీ మాట్లాడుతూ.. అగ్ని భద్రతను నిర్ధారించండి దేశాభివృద్ధికి సహకరించండి‘ అనే థీమ్ తో ఈ ఏడాది అగ్నిమాపక వారోత్సవాలు జరుపుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్నిమాపక శాఖ 101 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎక్కువగా వేసవిలో కిచెన్, గోడౌన్ లలో ్గ÷ర్ సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి కాబట్టి తప్పనిసరిగా్గ÷ర్ పట్ల అందరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యుత్ షార్ట్ సరక్యూట్, వంట గ్యాస్, ఎక్కువ వేడికి గురయ్యే వస్తువుల కారణంగా అగ్నిప్రమాదాలు జరుగుతాయన్నారు. హాస్పిటల్, స్కూల్స్, ఆఫీస్?లలో, మాల్స్, గోదాములు, కర్మాగారాలు తదితర చోట్లలో అగ్నిమాపక అవగాహన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎస్ శ్రీధర్ రెడ్డి, మాదాపూర్ అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ కె విజయ్ కుమార్, మాదాపూర్ స్టేషన్్గ÷ర్ ఆఫీసర్ టి జగన్మోహన్, మాదాపూర్ స్టేషన్్గ÷ర్ ఆఫీసర్ ఎంఏ ఫజల్ ,సిబ్బంది ఉన్నారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

మంగళవారం । ఏప్రిల్ । 16 । 2024

జనరల్ న్యూస్

05


# రాష్ట్రంలోనే మొట్టమొదటి అంధుల డిజిటల్ లైబ్రరీ కర్నూల్లో ఏర్పాటు










- **డిజిటల్ లైబ్రరీ ద్వారా అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు**
- **జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

**కర్నూలు, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

రాష్ట్రంలోనే మొట్టమొదటిదిగా కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసిన అంధుల డిజిటల్ లైబ్రరీ అంధ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వనుందని జిల్లా కలెక్టర్ డా జి.సృజన పేర్కొన్నారు. సోమవారం స్థానిక బి క్యాంప్ క్వార్టర్స్ విజ్ఞాన్ మందిర్ సమీపంలో ఉన్న జాతీయ అంధుల సమాఖ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో కలెక్టర్ గారి ఆదేశాల మేరకు వివిధ నిధుల నుండి ముఖ్య ప్రణాళిక అధికారి పర్యవేక్షణలో అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ను జిల్లా కలెక్టర్ డా జి.సృజన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న సాంకేతికత కు అనుగుణంగా అందరికీ సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొని రావడం ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. దృష్టి లోపం ఉన్న వారికైనా, ఫిజికల్లీ చాలెంజ్డ్ వారికైనా చదువుకునే పుస్తకాల నుండి, పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాల నుండి, సాహిత్య పుస్తకాల నుండి మిగిలిన వారిలాగే జ్ఞానం పొందాలన్న ఒక మంచి సంకల్పంతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దృష్టిలోపం ఉన్నవారికి డిజిటల్ లైబ్రరీలో ఉపయోగిస్తున్న టెక్నాలజీ ద్వారా పుస్తకాలను ఆడియో రూపంలో విని చదువుకోవచ్చుననే విషయం గురించి తెలుసుకోవడం ఇది మొదటిసారని కలెక్టర్ తెలిపారు.. అదే విధంగా మనం ఇతరుల కంటే ఎందులో కూడా తక్కువ కాదనే భావన కల్పించుట కొరకు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చే విధంగా ఈ లైబ్రరీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషపడుతున్నానని కలెక్టర్ పేర్కొన్నారు.. ఇటువంటి వాటిని ఇంకా ఎక్కువ సంఖ్యలో ఎక్కువ మందికి అందుబాటులోకి తీసుకురావడం కోసం తప్పకుండా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంకా చాలామందికి ఈ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తానని కలెక్టర్ తెలిపారు. వివిధ రకాల దివ్యాంగులకు కొత్త సాఫ్ట్వేర్ లు, కొత్త వ్యవస్థలు ఏవైనా ఉన్నా వాటి గురించి తెలుసుకొని ఎవరికి ఎవరికైతే అవసరమో, ఎన్ని రకాల అవసరాలు ఉన్నాయో వాళ్ళందరికీ కూడా ఏం చేయగలుగుతామో తప్పకుండా చేసే విధంగా తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ తెలిపారు. తొలుత అంధుల కొరకు ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ లోని కిబో ఎక్స్ఎస్, ఎల్ఈఎక్స్ ఎయిర్ అనే పరికరాలను పరిశీలిస్తూ వాటిని ఏ విధంగా ఉపయోగించాలి, ఆడియో ఔట్పుట్ ఏ విధంగా వస్తుంది తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.. అనంతరం డిజిటల్ లైబ్రరీ కు అవసరమయ్యే 6 కంప్యూటర్లను కూడా అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఓ హిమ ప్రభాకర్ రాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి రంగ లక్ష్మీదేవి, సిపిఓ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ భారతి, జాతీయ అంధుల సమాఖ్య కర్నూలు శాఖ అధ్యక్షుడు పుష్ప రాజ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, సభ్యులు రాఘవయ్య, విశ్వనాథ్ రెడ్డి, కిబో పరికరం శిక్షకుడు తనూజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వివేకా హత్యపై సిబిఐ మరింత లోతుగా దర్యాప్తు

- **ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందని తెలుసు**
- **పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో మరిన్ని వివరాలు వెల్లడి**
- **ఐదేళ్లుగా తాను న్యాయం కోసం పోరాడుతున్నానన్న సునీత**

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చేయాల్సింది ఇంకా చాలా ఉందని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి అన్నారు. న్యాయం కోసం ఐదేళ్లుగా ఎదురు చూస్తున్నానని చెప్పారు. ఈ కేసులో సీబీఐపై ఒత్తిడి ఉందన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సునీత మాట్లాడారు. ఈ సందర్భంగా వివేకా హత్యకు సంబంధించిన పలు వివరాలతో ఆమె పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. తాను ప్రదర్శించిన దృశ్యాలు చూస్తే వివేకాది గుండెపోటు అని ఎవరైనా అనుకుంటారా? అని ప్రశ్నించారు. హత్య జరిగిన రోజు రాత్రి.. ఆ తర్వాత రోజు ఉదయం కాల్ డేటాతో పాటు గూగుల్ టేకౌట్, ఐపీడీఆర్ డేటాను సునీత వెల్లడించారు. మొదటి ఛార్జిషీట్‌లో సీబీఐ నలుగురు నిందితుల పేర్లు చెప్పింది. దీనిలో ఏ1గా ఎర్రగంగిరెడ్డి, సునీల్ యాదవ్ (ఏ2), ఉమాశంకర్‌రెడ్డి (ఏ3), దస్తగిరి (ఏ4) ఉన్నారు. ఎర్ర గంగిరెడ్డి, ఉమాశంకర్‌రెడ్డితో ఎంపీ అవినాష్‌రెడ్డికి పరిచయం ఉంది. ఆయనతో సునీల్ యాదవ్ తమ్ముడు కిరణ్‌యాదవ్ దిగిన ఫొటోలు ఉన్నాయి. వివేకా వద్ద పీఏగా పనిచేసిన ఎంవీ కృష్ణారెడ్డి ఆయనకు చాలా సన్నిహితుడు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న శివశంకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి మధ్య ఫోన్ కాల్స్ ఉన్నాయి.



అవినాష్ మాత్రం వీళ్ళెవరో తెలియదని అంటున్నారు. ఫొటోలు, ఫోన్ డేటా చూస్తే అతడితో పరిచయం ఉన్నట్లు తెలుస్తోంది. వివేకానందరెడ్డి బలమైన నాయకుడు. ఆయన స్థాయికి చేరుకోవడం అసాధ్యమని అవినాష్ అసూయ పడ్డారు. ఆయన తండ్రి, మరో నిందితుడు భాస్కర్‌రెడ్డి ఫోన్ డేటా పరిశీలిస్తే మార్చి 14 నుంచి 16 ఉదయం వరకు స్విచ్ఛాఫ్ ఉంది. హత్య జరుగుతున్న సమయంలో అవినాష్- ఎర్ర గంగిరెడ్డి మధ్య ఫోన్ కాల్స్ వెళ్లాయని సునీత అన్నారు. ఇటీవల వివేకా సోదరి విమలారెడ్డి చేసిన విమర్శలపై సునీత స్పందించారు. చనిపోయింది విమలమ్మ అన్న. ఆయనపై ఆమె చూపిన ప్రేమ ఇదేనా? ఆడపిల్లలు ఇలా బయటకొచ్చి మాట్లాడుతున్నా రంటున్నారు. మా నాన్నకి కుమార్తెనైనా.. కుమారుడినైనా నేనే. షర్మిలపైనా విమర్శలు చేయడం మొదలు పెట్టారు. గతంలో ఆమె 3200 కి.మీ పాదయాత్ర చేసినప్పుడు ఇలా అనలేదే? ఇప్పుడు మాత్రం విమర్శలా? న్యాయం కోసం సీఎం జగన్ సహా ఎవరితోనైనా మాట్లాడేందుకు సిద్ధం. గతంలో కొన్నిసార్లు ఆయనతో మాట్లాడాను. ఆ తర్వాత అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీనికోసం లేఖలు కూడా రాశా అని సునీత అన్నారు. హత్యకు కొద్దిరోజుల ముందు ఓ సభలో వేదికపై అవినాష్ ఏదో చెబుతున్నా పట్టించుకోకుండా వివేకా వెళ్లిపోతున్న దృశ్యాలను సునీత ప్రదర్శించారు. వివేకా ఇంటి సమీపంలో ఉమాశంకర్‌రెడ్డి పరిగెడుతున్న దృశ్యాలు, హత్య జరిగిన తర్వాత సాక్షి మీడియాలో వచ్చిన వార్తల క్లిప్పింగులు, వైకాపా నేతల వ్యాఖ్యలను ప్రజెంటేషన్‌లో ఆమె ప్రస్తావించారు. ఐదేళ్ల క్రితం తనది ఒంటరి పోరాటమని.. ఇప్పుడు తెలుగు రాష్టాల్లో ప్రజల నుంచి మద్దతు లభిస్తోందన్నారు. ప్రజలకు నిజం తెలిసేందుకే వీటిని ప్రదర్శించినట్లు వివరించారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు నిందితులకు శిక్ష పడేలా వైఎస్ సునీత చేస్తున్న పోరాటంలో ఆమె జస్టిస్ ఫర్ వివేకా పేరుతో ప్రజలకు నిజాలు చెబుతున్నారు. తాజాగా ఆమె కొన్ని సాక్ష్యాలను మీడియా ముందు ప్రదర్శించారు. వివేకా హత్య కేసులో నిందితులు తనకు తెలియదని అవినాష్ రెడ్డి చెప్పారని సునీత అన్నారు. అవినాష్ మాట్లాడిన కాల్స్, ఫొటోలను ఈ సందర్భంగా ఆమె బయటపెట్టారు. నిందితులతో అవినాష్ రెడ్డి నిరంతరాయంగా టచ్ లో ఉన్న వివరాలు అందులో ఉన్నాయి. షర్మిలకు ఎంపీ సీటు ఇవ్వాలని వివేకా అడిగారన్నారు. వివేకా పేరును ఓటరు జాబితా నుంచి అప్పట్లో తీసివేశారన్నారు. మొదటి ఛార్జిషీట్‌లో సీబీఐ నలుగురి పేర్లు పెట్టిందని సునీత తెలిపారు. వివరాలు వెల్లడిస్తూ వివేకా కుమార్తె సునీత భావోద్వేగానికి గురయ్యారు. ఐదేళ్ల కింద నాది ఒంటరి పోరాటం. తెలుగు రాష్ట్రాలు నా పోరాటానికి మద్దతిస్తున్నాయి. మద్దతిస్తున్న ప్రజలందరికీ నా కృతజ్ఞతలు. నాకు తెలిసిన విషయాలు మొత్తం ప్రజల ముందు ఉంచానని తెలిపారు.

## పోలింగ్ రోజున హెల్పర్స్ గా విధులు నిర్వహించాలనుకున్న ఎన్ సీసీ, మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసుల పేర్లను వారం రోజుల లోపల నమోదు చేసుకోండి

- **జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన**



**కర్నూలు, ఏప్రిల్ 15 (పీపుల్స్ మోటివేషన్):-**

పోలింగ్ రోజున హెల్పర్స్ గా విధులు నిర్వహించాలనుకున్న ఎన్ సీసీ (నేషనల్ క్యాడిట్ కార్ప్స్) మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు వారి పేర్లను వారం రోజుల లోపల నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా ఎన్ సీసీ (నేషనల్ క్యాడిట్ కార్ప్స్) మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024 సందర్భంగా పోలింగ్ రోజున పోలింగ్ స్టేషన్ ల నందు హెల్పర్లుగా విధులు నిర్వహించాలనుకున్న ఎన్ సీసీ (నేషనల్ క్యాడిట్ కార్ప్స్,) మాజీ సైనికు ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసు లు వారి పేర్లను వారం రోజు లోపల సమర్పించాలన్నారు. ఎన్సిసి, విద్యార్థి సంఘాల వారు ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేని వారుగా ఉండాలని 15-16 సంవత్సరాల వయసు గల వారై ఉండాలని కలెక్టర్ తెలియజేశారు. ప్రైవేట్ సెక్యూరిటీ వారిని కూడా వినియోగించుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. నమోదైన పేర్లను పోలీస్ శాఖ వారి ద్వారా పరిశీలించడం జరుగుతుందన్నారు. సంబంధిత హెల్పర్స్ ను పోలింగ్ సిబ్బందితో పాటు తీసుకొని వెళ్లడంతో పాటు భోజన సదుపాయం కూడా కల్పిస్తామన్నారు. నడవలేని ఓటర్లను హెల్పర్స్ వీల్ చైర్ ద్వారా తీసుకురావాల్సి ఉంటుందని, ఓటు వేయడానికి వచ్చిన వృద్ధులకు కూడా సహాయకారిగా ఉండవలసి ఉంటుందన్నారు. విధులు నిర్వహించే హెల్పర్స్ కు పారితోషకం కూడా ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ తెలియజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ కే మధుసూదన్ రావు, ఎన్నికల సూపరిండెంట్ మురళి, సైనిక వెల్ఫేర్ అధికారి, ఎన్ సీసీ (నేషనల్ క్యాడిట్ కార్ప్స్) మాజీ సైనిక ఉద్యోగులు, రిటైర్డ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా సార్వత్రిక ఎన్నికలు

- **సమన్వయ సమావేశంలో ఇరు రాష్ట్రా అధికారులు**

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ, ఏపీ రాష్ట్రాలు నిర్ణయించాయి.ఈ మేరకు అంతర్రాష్ట్ర ఎన్నికల సంబంధిత అంశాలపై తెలంగాణ సచివాలయంలో సోమవారం సమన్వయ సమావేశం జరిగింది. సమావేశంలో సీఎస్‌లు శాంతికుమారి, జవహర్‌రెడ్డి, డీజీపీ రవిగుప్తా పాల్గొనగా.. వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ మే 13న జరిగే పోలింగ్‌ను సక్రమంగా నిర్వహించేందుకు ఇప్పటికే సరిహద్దు రాష్ట్రాల పరిధిలోని కలెక్టర్లు, వివిధశాఖ ఉన్నతాధికారుల సమన్వయ సమావేశాలు నిర్వమించినట్లు తెలిపారు. అక్రమ మద్యం, ఓటర్లను ప్రలోభపెట్టేందుకు వివిధ వస్తువుల రవాణా, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేశామన్నారు. శాంతిభద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉందని.. ఇదే వాతావరణాన్ని పోలింగ్ వరకు పకడ్బందీగా కొనసాగించేందుకు ఉభయ రాష్ట్రాల మధ్య సీఎస్‌ల సమావేశం దోహదపడుతుందని పేర్కొన్నారు. గోవా, కర్ణాటక తదితర రాష్ట్రాల నుంచి అక్రమ మద్యం, డ్రగ్స్, ఇతర వస్తువులు రవాణా కాకుండా సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. తెలంగాణ తరఫున పోలీస్ శాఖ ద్వారా 36 అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఆటవీ శాఖకు సంబంధించి మూడు అంతరాష్ట్ర చెక్ పోస్టులు, ఎక్సైజ్‌శాఖ ఎనిమిది, 224 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు, వాణిజ్యపన్నుల శాఖ ద్వారా ఏడు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24గంటల పటిష్టమైన గస్తీని ఏర్పాటు చేసినట్లు వివరించారు. తెలంగాణలో తీవ్రవాద ప్రాబల్యం లేదని, ఛత్తీస్‌గఢ్ నుంచి మావోయిస్టుల కార్యకలాపాలు జరుగకుండా ఇరు రాష్ట్రాలు పోలీసులు, కేంద్ర బలగాలు పటిష్టమైన సమన్వయంతో పని చేస్తున్నాయని తెలిపారు. ఏపీ సీఎస్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ శాసనసభ, లోక్‌సభ స్థానాలకు ఒకేసారి ఎన్నికలు జరుగుతున్నందున.. ఈ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి సమన్వయంతో కృషి చేస్తున్నామన్నారు.

## ఎలక్టోరల్ బాండ్స్‌పై రివ్యూ పిటిషన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఎలక్టోరల్ బాండ్స్‌పై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన తీర్పుని సమీక్షించాలంటూ రివ్యూ పిటిషన్ దాఖలైంది. ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తోందన్న సుప్రీంకోర్టు తీర్పుపై న్యాయవాది మాథ్యూస్ జె. నెడుంపర సోమవారం ఈ రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. నల్లధనాన్ని అడ్డుకునేందుకు ఆర్థిక చట్టంలోని సవరణలతో పార్లమెంటు ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని పిటిషన్‌లో తెలిపారు. ఈ పథకం నల్లధనాన్ని పూర్తిగా నిర్మూలించలేకపోయినప్పటికీ, దాతల విషయంలో గోప్యతను పాటించడం ద్వారా కొంత మేర పారదర్శకంగా ఉందని పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation



# లిక్కర్ కేసులో కవితకు రిమాండ్ పొడిగింపు

- 23 వరకు జ్యూడిషియల్ రిమాండ్ విధింపు
- విచారణకు సహకరించడం లేదన్న సిబిఐ
- బయట బిజెపి చెప్పిందే..సిబిఐ అడిగిందన్న కవిత

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. ఈ నెల 23 వరకు కవితకు రౌస్ అవెన్యూ జ్యుడీషియల్ కస్టడీ విధించింది. కోర్టులిక్కర్ స్కామ్ కేసులో కవితను మూడు రోజులు సీబీఐ కస్టడీకి అప్పగించారు. ఈ మూడు రోజుల కస్టడీ నేటితో ముగియడంతో.. ఆమెను రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. ఈ సందర్భంగా సీబీఐ తరఫు న్యాయవాదులు, కవిత తరఫున న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి ఇవ్వాలని సీబీఐ కోరింది. సాక్ష్యాలను కవిత ముందు పెట్టి విచారించామని.. విచారణకు ఆమె సహకరించలేదని సీబీఐ ఆరోపించింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. కవితను 9 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీని ప్రకారం.. కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. కోర్టులోకి వెళ్లే ముందు కవిత జై తెలంగాణ నినాదం చేశారు. వాదనల అనంతరం కోర్టు నుంచి బయటకు వచ్చిన ఆమె.. మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర ఆరోపణలు చేశారు. ఇది సీబీఐ కస్టడీ కాదని.. బీజేపీ కస్టడీ అని ఆరోపించారు. బయట బీజేపీ వాళ్లు అడగిందే.. లోపల సీబీఐ అడుగుతోందన్నారు. రెండు నెలల నుంచి అడిగిన ప్రశ్నలే మళ్లీ మళ్లీ అడుగుతున్నారని, కొత్తగా ఏమీ లేదన్నారు కవిత. కాగా, కవిత ఏప్రిల్ 23వ తేదీ వరకు తీహార్ జైల్లో ఉండనున్నారు. శరత్ చంద్రారెడ్డి నుంచి తీసుకున్న రూ.14 కోట్ల వ్యవహారంపై కవితను ప్రశ్నించామని.. లేని భూమి ఉన్నట్టుగా చూపి అమ్మకానికి పాల్పడిన విషయంపై ఆమె ఎలాంటి సమాధానం ఇవ్వలేదన్నారు. ఉద్దేశపూర్వకంగా తప్పుదోవ పట్టించేలా కవిత సమాధానాలు చెప్పిందని చెప్పుకొచ్చారు. మాగుంట శ్రీనివాసులు రెడ్డి, గోరంట్ల బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి, విజయ్ నాయర్‌తో జరిగిన సమావేశాలపైనా ప్రశ్నించినట్లు తెలిపారు. అడిగిన ప్రశ్నలకు సూటిగా సరైన సమాధానాలు ఇవ్వకుండా తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఆమె విచారణను, సాక్షులను ప్రభావితం చేయగలిగిన పలుకుబడి కలిగిన వ్యక్తి అని అన్నారు. కేసుకు సంబంధించిన ఆధారాలను ధ్వంసం చేయడంతో పాటు, చెరిపేసే అవకాశం ఉందన్నారు. కేసుకు సంబంధించి డిజిటల్ పరికరాలను, డాక్యుమెంట్లను పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ పరిస్థితుల్లో ఆమెకు 14 రోజుల పాటు జుడిషియల్ రిమాండ్ విధించాలని కోరుతున్నామని రిమాండ్ అప్లికేషన్‌లో సీబీఐ పేర్కొంది.

## వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీ

**మరో 15 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన రైల్వే శాఖ**

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

వేసవి ప్రయాణికులతో రైళ్లు రద్దీగా మారాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రైన్‌లో వెళ్లడమంటే సాహసమే అని చెప్పాలి. ఈ రద్దీని దృష్టిలో పెట్టుకొని దక్షిణమధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడపాలని నిర్ణయించింది. ఏకంగా 15 రైళ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చింది. రైల్వే ప్రయాణీకులు తాకిడి నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రయాణీకుల సంఖ్యకు అనుగుణంగా రైళ్ల సంఖ్యను పెంచారు. 15 ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేస్తున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. వేసవిలో పెరుగుతున్న ప్రయాణీకుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక రైళ్లు మే ఒకటో తేదీ నుంచి ఆగస్టు రెండో తేదీ వరకు షెడ్యూల్ వారీగా రాకపోకలు కొనసాగిస్తాయని అధికారులు తెలిపారు. పాట్నా - సికింద్రాబాద్, హైదరాబాద్ - పాట్నా, దనపూర్ - సికింద్రాబాద్, దనపూర్ - బెంగుళూరు వంటి స్టేషన్ల మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడవనున్నాయి. రైళ్లు, రిజర్వేషన్ వివరాలకు ఎస్‌సీఆర్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ఏర్పాటు చేస్తున్న రైళ్ల వల్ల ప్రయాణీకులకు ఎంతో మేలు కలుగనుంది. వేసవి సెలవులు నేపథ్యంలో అనేక ప్రాంతాలకు, టూర్లకు వెళ్లే వారి సంఖ్య అధికంగా ఉంటుంది. అందుకు అనుగుణంగా రైళ్లు లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణీకుల ఇబ్బందులను గుర్తించిన దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. అదనంగా 15 రైళ్లను నడపాలని నిర్ణయించడం వల్ల వేలాది మంది ప్రయాణీకులు సాఫీగా ప్రయాణం సాగించేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతిరోజూ వందలాది మంది ఆయా ప్రాంతాలు గుండా ప్రయాణాలు సాగించడానికి అనువుగా ఈ నిర్ణయం దోహదం చేస్తుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

## పంట మార్పిడి చేసుకోండి

**భూసారం కోసం ప్రయత్నించాలి**

**విజయనగరం, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

రైతులు పంట మార్పిడి చేసుకోవడం ద్వారా భూసారాన్ని కాపాడు కోవడంతో పాటు, పంటల దిగుబడి పెంచుకోవచ్చని వ్యవసాయాధికారులు తెలిపారు. ఏటా ఒకే పంట వెయ్యడం వలన దిగుబడులు ఆశించిన స్థాయిలో రావడం లేదని తెలిపారు. స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతులు పంట మార్పిడే కాకుండా కనీసం రకాలను మార్చడం లేదన్నారు. చెరకులో నూతన రకాలు ఉన్నాయని వాటిని సాగు చేసుకోవాలని చెప్పారు. విత్తనం నిమిత్తం ప్రత్యేకంగా తోటలు పెంచుకోవాలని వివరించారు. ఆరునెలల వయసు గల చెరకును విత్తనంగా వాడాలని చెప్పారు. చెరకులో బిందు సేద్యం ద్వారా నీరు, ఎరువులు ఇవ్వాలని చెప్పారు. జిల్లాలో ఏటా పూర్తిస్థాయిలో వర్షాలు పడుతున్నా కురుస్తున్న రోజుల సంఖ్య తగ్గిపోతోందన్నారు. ఒకేసారి ఎక్కువ వర్షం పడుతోందని.. ఇదంతా వృథాగా పోతోందని వివరించచారు. ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. బిందు సేద్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, రైతులకు 90 శాతం రాయితీ ఇస్తున్నారని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎలక్టోరల్ బాండ్స్ పై ప్రతిపక్షాలు అసత్య ప్రచారం

- నల్లధనం కట్టడికే ఈ పథకం తీసుకున వచ్చాం
- దేశ అభివృద్ధిపై నాకు ప్రత్యేక విజన్ ఉంది
- ఇడి, సిబిఐ కేసుల్లో ఎలాంటి వివక్షా లేదు
- వన్ నేషన్ వన్ ఎలక్షన్ కు కట్టుబడి ఉన్నాం
- వార్తాసంస్థకు ఇంటర్వ్యూలో మోడీ స్పష్టీకరణ

**న్యూఢిల్లీ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

లోక్‌సభ ఎన్నికలకు ముందు రాజకీయంగా ప్రకంపనలు సృష్టించిన 'ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్' పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఓ వార్తాసంస్థకు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో సూటిగా సమాధానమిచ్చారు. ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్‌పై ప్రతిపక్షాలు అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. ఎన్నికల్లో నల్లధనాన్ని అరికట్టేందుకు ఈ పథకాన్ని తాము తీసుకు వచ్చామని, నిజాయితీగా అంగీకరించినప్పుడు వాళ్లు పశ్చాత్తాప పడతారని అన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఈ పథకాన్ని గత ఫిబ్రవరిలో సుప్రీంకోర్టు కొట్టివేసింది. నిర్ణయాలు తీసుకోవడంలో లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. లోటుపాట్లు ఉంటే వాటిపై చర్చించి మెరుగుపరుచుకుంటాం. ఈ విషయంలోనూ మెరుగుపరచుకునేందుకు ఎంతో అవకాశం ఉంది. ఈరోజు దేశాన్ని నల్లధనం వైపు మనం నెట్టేశాం. ఇది పశ్చాత్తాపపడాల్సిన విషయం. నిజాయితీ వాళ్లు ఆలోచించినప్పుడు ప్రతి ఒక్కరూ పశ్చాత్తాప పడతారు' అని మోదీ ఈ ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని స్పష్టంచేశారు. ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన సంచలన తీర్పును విపక్ష పార్టీలు, పౌర సమాజం కార్యకర్తలు స్వాగతించారు. ఈ పథకం కింద అత్యధికంగా నిధులు అందుకున్న పార్టీలో బీజేపీ మొదటి స్థానంలో ఉందని విశ్లేషణలు వెలువడ్డాయి. ఈ స్కీమ్ ద్వారా బీజేపీ అవినీతికి పాల్పడి అత్యధిక విరాళాలు అందుకుందని విపక్ష 'ఇండియా' కూటమి ఆరోపించగా, కేంద్రం పారదర్శకంగానే స్కీమ్ ప్రవేశపెట్టిందని, తమ కంటే విపక్ష కూటమికి వచ్చిన విరాళాలే ఎక్కువని బీజేపీ స్పష్టం చేసింది. లోక్‌సభ ఎన్నికలవేళ అనేక కీలకాంశాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'తన ఇంటర్వ్యూలో సమాధానాలు ఇచ్చారు. ఈడీ దాడులు, ఎలక్టోరల్ బాండ్లు, ఒకే దేశం ఒకే ఎన్నికలు, కాంగ్రెస్ మేనిఫెస్టో, సనాతన ధర్మంపై వ్యతిరేక వ్యాఖ్యలు సహా పలు ప్రశ్నలకు మోదీ సూటిగా సమాధానం చెప్పారు. .అభివృద్ధిపై నాకు చాలా పెద్ద ప్లాన్స్ ఉన్నాయి. నా నిర్ణయాలు ఎవరినో భయపట్టేందుకో, తగ్గించేందుకో కాదు. దేశ సర్వతోముఖాభివృద్ధికి సంబంధించినవి. మూడో టర్మ్‌లో దేశ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లడం నా లక్ష్యం. అన్నారు. విజన్ 2047 అనేది కేవలం మోదీ విజన్ కాదు. దీని యాజమాన్య హక్కులు ఈ దేశానివే. ఇందుకోసం ఒక్క క్షణం కూడా నేను వృథా చేయదలచుకోలేదు. ఈడీ కేసులపై..బీజేపీ ప్రభుత్వం జైళ్లకు పంపుతోందంటూ విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో పసలేదు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రిజిస్టర్ చేసిన కేసుల్లో రాజకీయాలతో సంబంధం లేని వ్యక్తులు, సంస్థలే గరిష్టంగా ఉన్నాయి. విపక్ష నేతలు ఎందరు జైలులో ఉన్నారు? ఎవరూ నాతో చెప్పలేదు కూడా. ఇదే విపక్ష నేత అక్కడ్నించే తమ ప్రభుత్వాన్ని నడపుతున్నారు. పాపభయం అనేది ఒకటుంది. నిజాయితీ పరులైతే భయం ఎందుకు? వాళ్లు మా హోం మంత్రిని నేను సీఎంగా ఉన్నప్పుడు జైలులో పెట్టారు. ఈడీ కేసుల్లో కేవలం 3 శాతం మందే రాజకీయ నాయకులు ఉన్నారు. తక్కిన 97 శాత కేసులకు రాజకీయాలకు సంబంధం లేదు. డ్రగ్స్ మాఫియా, అవినీతితో ప్రమేయం ఉన్న అధికారులు, బినామీ ఆస్తులు పోగుచేస్తున్న అధికారులు ఇందులో ఉన్నారు. వారిని జైలుకు పంపాం. చట్టాలపై..ఏజెన్సీలను ప్రభావితం చేస్తున్నట్టు కొందరు చెబుతున్న వాటిలో ఒక్క చట్టం కూడా మా ప్రభుత్వం తీసుకురాలేదు. ఎన్నికల కమిషన్ సంస్కరణలు మాత్రం మా ప్రభుత్వం తెచ్చింది. ఒక ఫ్యామిలీకి సన్నిహితంగా ఉండే వారినే ఎన్నికల కమిషనర్లుగా చేసి, ఆ తర్వాత రాజ్యసభ సీట్లు, మంత్రి పదవులు ఇచ్చారు. మేము (బీజేపీ) ఆ స్థాయి పనులు చేయలేదన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నికలు దీనికి మేము కట్టుబడి ఉన్నాం. పార్లమెంటులో కూడా దీనిపై మాట్లాడాం. కమిటీ ఏర్పాటు చేశాం. కమిటీ నివేదిక కూడా ఇచ్చింది. కమిటీకి చాలామంది ప్రజలు తమ సూచనలు, సలహాలు ఇచ్చారు. కమిటీకి చాలా పాజిటివ్‌గా, సరికొత్త సూచనలతో స్పందనలు వచ్చాయి. నివేదికను అమలు చేస్తే దేశానికి ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై.. ఎలక్టోరల్ బాండ్ల పథకంపై విపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికల్లో నల్లధనానికి ముకుతాడు వేసేందుకే ఈ పథకం తెచ్చాం. దర్యాప్తు సంస్థల చర్యలు తీసుకున్న తర్వాత 16 కంపెనీలు డొనేషన్లు ఇస్తే, దాంట్లో 37 శాతం మాత్రమే బీజేపీకి వచ్చాయి. 63 శాతం విపక్ష పార్టీలకు వచ్చాయి. ఎన్నికల బాండ్లు లేకపోతే అధికారం కోసం డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి, ఎక్కడకు వెళ్లాలనే ఆలోచనే వస్తుంది. ఎలక్టోరల్ బాండ్స్ సక్సెస్ స్టోరీ వెనుక ఇంత కథ ఉంది. నిర్ణయాలు తీసుకునేటప్పుడు లోటుపాట్లు ఉండవని నేను ఎప్పుడూ చెప్పలేదు. వాటిని సవరించుకుని, మెరుగుపరుచుకుని వెళ్లాలి. ఇందుకు అవకాశాలు కూడా మెండుగా ఉన్నాయి. రాహుల్ గాంధీపై..విమర్శలు చేస్తూ దురదృష్టకరం ఏమిటంటే ఏ మాటకూ కట్టుబడి ఉండటం కానీ, బాధ్యతగా వ్యవహరించడం కానీ కనిపించదు. ఒక నాయకుడి పాత వీడియోలు చూస్తే ఆయన ప్రతీ ఆలోచన పరస్పర విరుద్ధంగా కనిపిస్తుంది. దేశంలోని పేదరికాన్ని క్షణాల్లో నిర్మూలిస్తామని ఆయన చెబుతారు. 5-6 దశాబ్దాలు పాలించే అవకాశం వారికి వచ్చింది. జనం కూడా ఆ నాయకుడి మాటలపై లోతుగా ఆలోచిస్తున్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి మాట్లాడుతూ ..-దేశంలోని యువ ఓటర్ల ఆకాంక్షలను ప్రతిబింబించడంలో వారి మేనిఫెస్టో విఫలమైంది. ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చేలా ఉంది. సూటిగా చెప్పాలంటే మొదటి సారి ఓటు హక్కు వినియోగించుకునే యువకుల ఆకాంక్షలను బుగ్గిపాలు చేస్తుంది. 25 ఏళ్ల లోపు వారికి చాలా పెద్దనష్టమే జరుగుతుంది. వారి భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు. సనాతన ధర్మంపై విషం జల్లుతున్న వారిపై (డీఎంకే) కాంగ్రెస్ ఎత్తుకు పొత్తు పెట్టుకుంటోందో వారినే అగడండి. కాంగ్రెస్ మైండ్‌సెట్ ఏమిటి? ఇది దేశ ప్రజలను సైతం కలవరపెడుతోంది. డీఎంకే బహుశా విద్వేషంతోనే పుట్టిన పార్టీ కావచ్చు. అయితే ఇక్కడ ప్రశ్న అదికాదు. కాంగ్రెస్ లాంటి పార్టీ తమ బేసిక్ క్యారెక్టర్‌ను కోల్పోయిందా అన్నదే ప్రధాన ప్రశ్న.-ఇండియా భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం. గ్రామాల్లో అత్యధిక రామాలయాలు కలిగిన రాష్ట్రం ఇండియాలో ఏదైనా ఉందంటే అది తమిళనాడు. అలాంటి తమిళనాడును సెపరేట్ యూనిట్‌గా ఎలా చెబుతారు? భిన్నత్వం అనేది ఉంది. నాగాలాండ్ వ్యక్తి పంజాబ్ వ్యక్తిలా ఉండడు. కశ్మీర్ వ్యక్తి గుజరాతీలా ఉండడు. ఆ వైవిధ్యం, భిన్నత్వమే మన బలం. ఆ వైవిధ్యంలోని బలాన్ని మనం ఆస్వాదించాలని అన్నారు. రామమందిర అంశం అనేది విపక్షాలకు రాజకీయ ఆయుధం. ఇప్పుడు అది వారి చేతిల్లోంచి జారిపోయింది. 400 పైగా లోక్‌సభ సీట్లను బీజేపీ గెలిస్తే రాజ్యాంగంలో మార్పులు తెస్తుందని, దేశంలోని వైవిధ్యానికి గండి కొడుతుందని ఆరోపణలు విపక్షాల సృష్టే. విపక్షాలతోనే అసలు సమస్య. వారే ఈ భయాందోళలను పుట్టిస్తున్నారు. మేము వైరుధ్యాన్ని ఆరాధిస్తాం. సెలబ్రేట్ చేసుకుంటాం. ఎలాన్ మస్క్ ప్లాన్ ప్రకారం అమెరికన్ ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా ఇండియాలో పెట్టుబడులు పెట్టాలనుకుంటోంది. అయితే ఇండియాలోని యువకులకు ఉపాధి కల్పించాలనేది మన ప్రధాన షరతు. ఇండియాకు పెట్టబడులు రావాలనేది నా కోరిక. ఎవరు డబ్బులు పెడతారనేది ఇక్కడ విషయం కాదు. వారి ఉత్పత్తులు ఈ గడ్డపై తయారు కావాలి. దేశంలోని యువతకు ఉపాధి అవకాశాలు రావాలని కోరుకుంటున్నామని మోడీ వివరించారు.

## రైతు సంక్షేమమే రేవంత్ లక్ష్యం

**జనగామ, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

రైతు సంక్షేమమే ధ్యేయంగా సీఎంరేవంత్ రెడ్డి పని చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. ధాన్యం కొనుగోళ్లకు ఆదేశాలు ఇచ్చారని అన్నారు. రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదన్నారు. 24గంటల కరెంట్, పెట్టుబడి, బీమా అన్నవి దేశంలో ఎక్కడా లేవన్నారు. మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని కొనియాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు, అవినీతిపైనా కఠిన చర్యలకు ఉపక్రమించారని అన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఆదేశించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో గుర్తించి ఆదరించారని వెల్లడించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత విద్యుత్‌ను రైతులకు అందిస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని అన్నారు. రేవంత్ పాలనపై ప్రజల్లో మరింత భరోసా పెరిగిందని అన్నారు. ఎన్నికలప్పుడే రాజకీయాలని, ఇప్పుడు ప్రజల అభివృద్ధే ముఖ్యమని రేవంత్ నిరూపించారని అన్నారు. అవినీతికి తావు లేకుండా మద్దతు ధరలకు ధాన్యం కొనుగోళ్లను చేస్తామని చెప్పడంతో రైతలుకు భరోసా దక్కిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో ముందుంటామని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కారానికి కృషి చేయడాన్ని అభినందించారు.

## మద్దతు ధరలకు అనుగుణంగా కొనుగోళ్లు

**ఖమ్మం, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం దిగుబడి తగ్గవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి తోడు ధాన్యం మద్దతు ధర కూడా పెరిగినందున రైతులు ఎక్కువ శాతం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే విక్రయాలు జరిపే అవకాశాలు ఉన్నాయి. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు అన్ని సౌర్యాలు కల్పించారు. ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేసి రైతులకు సకాలంలో వారి ఖాతాల్లో సొమ్ములను జమ చేశారు. రైతు పండించిన పంటకు ప్రభుత్వం మద్దతుధర ఇచ్చిన కొనుగోలు చేస్తోంది. అంచనాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు రైతులకు అనుకూలంగా ఉన్న ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. జీసీసీ,ఐకేపీ, కోపరేటివ్ సొసైటీల ద్వారా ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అందుబాటులోకి గన్నీ బ్యాగ్‌లను కూడా ఉంచారు. రైతులు విక్రయానికి తీసుకు వచ్చిన ధాన్యానికి వెంటనే పేమెంట్లు చేసేవిధంగా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అధికారులు అన్నారు.

# బిఆర్ఎస్ పోస్టు కార్డుల ఉద్యమం

**రైతులకిచ్చిన హామీలపై సిఎంకు లేఖలు**

**సిద్దిపేట, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీ 100 రోజుల వైఫల్యాలపై రైతులు పోస్టు కార్డు ఉద్యమం ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిద్దిపేట రైతులు లేఖలు రాశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు కోసం ప్రజాస్వామ్య పంథాలో సిద్దిపేట రైతులు నిరసన తెలుపుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు హామీలు అమలు చేయాలి. లేని పక్షం లో ఎంపీ ఎన్నికల్లో ఓటు ద్వారా గుణపాఠం చెప్తాం అని రైతులు హెచ్చరించారు. ల్గ÷తుల పోస్టు కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ నాయకులు మద్దతు పలికారు. సిద్దిపేట నియోజకవర్గంలోని సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్‌లో, సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్‌లో, చిన్న కోడూర్ మండలం మార్కెట్ యార్డ్‌లో రైతులు స్వచ్ఛందంగా సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డు ద్వారా ఉత్తరాలు రాశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి రైతు హామీలు అమలు చేయకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పోస్ట్ కార్డు ద్వారా తమ ఆవేదనను సీఎం రేవంత్‌కు తెలిపారు. తప్పుడు హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని మొదటి నుంచి ఆరోపిస్తున్న బీఆర్ఎస్... అమలు చేయడం లేదని ప్రజల్లోకి వెళ్తోంది. అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపిస్తోంది. వేదిక ఏదైనా బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలు మాత్రం హామీలపైనే ఉంటున్నాయి. వంద రోజుల్లోనే కీలకమైన హామీలన్నింటినీ నెరవేరుస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కొన్నింటిని కూడా అమలు చేయలేక పోయిందని బీఆర్ఎస్ విమర్శిస్తోంది. ఇదే అజెండాతో ఎన్నికల్లోకి వెళ్లాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేస్తోంది. పార్లమెంట్ ఎన్నికలను రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్న కాంగ్రెస్ నాయకులు... అన్ని హామీలు నెరవేర్చాకే పార్లమెంట్ ఎన్నికలకు వెళ్లాలని సూచిస్తున్నార బీఆర్ఎస్ నేతలు. ఆ డిమాండ్ సీఎం రేవంత్ వరకు చేరేలా పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టబోతున్నట్టు తెలిపారు. తప్పుడు హామీలతో అన్ని వర్గాలను మోసం చేయడమే కాకుండా ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పక్క పార్టీ నేతలను చేర్చుకోవడంపైనే దృష్టి పెట్టారని హరీశ్‌రావు విమర్శిస్తున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
మంగళవారం । ఏప్రిల్ । 16 । 2024



# ఎపిలో కొత్తడ్రామాలకు తెర

- జగన్‌పై దాడిపై జగ్గారెడ్డి విమర్శలు

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఏపీలో కొత్త డ్రామా నడుస్తోందని గాంధీభవన్‌లో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ... అన్నారు. ఏపీలో ప్రధాన పార్టీల అధినేతలపై వరుసగా రాళ్ల దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఏపీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ రెడ్డి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌పై జరిగిన రాళ్ల దాడి ఘటనలు తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. ఈ విషయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం నాడుఆయా పార్టీల నేతలను రాళ్లతో కొట్టడం ఏందని ప్రశ్నించారు. ఏపీలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రావాలని.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాళ్లతో కొట్టుకునే వ్యవస్థ ఉండదని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీలో స్వయం పాలన వచ్చింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంతోనేనని చెప్పారు. ఏపీ సీఎం మీ దగ్గరే ఉన్నారని మీ గల్లీల్లోనే తిరుగుతున్నారని అన్నారు. దేశంలో అన్ని వస్తువుల ధరలు పెరిగి పట్టపగలే చుక్కలు చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాముడు లీడర్ కాదు.. దేవుడని అన్నారు. దేశాన్ని అప్పుల పాలు చేయమని శ్రీ రాముడు కోరుకున్నాడా? అని ప్రశ్నించారు. రాముడి పేరు చెప్పి ప్రజలను బీజేపీ నేతలు పరేషాన్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాముడిని బీజేపీ నేతలు మొక్కినట్టు బిల్డప్ ఇస్తున్నారన్నారు. అప్పులు చేసే ప్రధాని తమకు వద్దని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. 65 సంవత్సరాల్లో చేసిన అప్పును.. కేవలం 9 ఏళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ డబుల్ చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటే అప్పులను డబుల్ చేయడమా? అని ప్రశ్నించారు. బీజాపూర్ ఎన్‌కౌంటర్లకు నిరసనగా బంద్‌కు పిలుపునిచ్చిన మావోయిస్ట్ పార్టీ హనుమంతుడి గుడిలో దీపం పెట్టేది కాంగ్రెస్ కార్యకర్తనేనని చెప్పారు. ఏ బీజేపీ నాయకుడు గుడిలో దీపం పెట్టడన్నారు. తాము కెమెరా లేకుండా దేవుడిని మొక్కుతామన్నారు. దేవుడితో రాజకీయం చేయొచ్చని బీజేపీని చూసి అర్థం అయిందన్నారు. ప్రధాని అయ్యే అర్హత రాహుల్ గాంధీకి మాత్రమే ఉందని చెప్పారు. తాము తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోదీ వచ్చాక బంగారం ధర మూడు రెట్లు పెరిగిందన్నారు. మళ్లీ మోదీ ప్రధాని అయితే బంగారం ధర ఇంకా పెరుగు తుందని.. దేశంలో కాంగ్రెస్ పాలన రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. రాహుల్ ప్రధాని అయితే అన్ని వస్తువుల ధరలను తగ్గిస్తారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## ఎసిబి వలలో అవినీతి అధికారులు

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

అవినీతికి పాల్పడుతున్న పలువురు అధికారుల్ని వివిధ చోట్ల తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. రూ.18 వేలు లంచం తీసుకుంటూ నల్గొండ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్ ఏసీబీకి చిక్కారు. ఆస్పత్రిలో ఫార్మసీకి అనుమతి ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా.. సమాచారం అందుకున్న అధికారులు పక్కా ప్రణాళికతో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఆర్టీసీ డ్రైవర్‌పై శాఖా పరమైన కేసు కొట్టివేసేందుకు హుజూరాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ రూ. 20 వేలు లంచం డిమాండ్ చేశారు. ఎల్కతుర్తి హోటల్‌లో ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా.. రంగంలోకి దిగిన ఏసీబీ ఆయన్ని అరెస్టు చేసింది. ఆసిఫాబాద్‌లో ఎస్సై రాజ్యలక్ష్మి రూ. 25వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఓ వ్యక్తి నుంచి ఆమె రూ.40 వేలు డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది.

## అబద్దాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్

**పదేళ్లలో ప్రజలను పట్టించుకోని బిజెపి**

**కోస్గి సభలో హరీస్ రావు విమర్శలు**

**నారాయణపేట, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 6 గ్యారంటీలు ఇస్తామని ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. సోమవారం నాడు జిల్లాలోని కోస్గిలో పర్యటించారు. ఈ సందర్భంగా నేతలకు లోక్‌సభ ఎన్నికలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి పలు కీలక అంశాలపై చర్చించారు. ఎన్నికల్లో గెలిచిన, ఓడిన ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని తెలిపారు. 10 ఏళ్లు బీజేపీ అధికారంలో ఉందని.. ప్రజలకు ఏం చేసిందని ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. తెలంగాణకు మోదీ ప్రభుత్వం ఒక్క మెడికల్ కాలేజ్ , నర్సింగ్ కాలేజ్, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. వరికి రూ. 500 బోనస్ ఏమైందన్నారు. రైతు భరోసా కింద రూ.15 వేలు ఎక్కడని నిలదీశారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేసిందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో అయిన పథకాలు వస్తున్నాయి అనుకున్నా కానీ ఇక్కడ కూడా రావట్లేదని అన్నారు. అందర్నీ మోసం చేసిన కాంగ్రెస్‌ని పార్లమెంట్ ఎన్నికల్లో తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో ఫార్మా సిటీ కోసం హకీమ్‌పేట, పోలేపల్లి, రైతులకు చెందిన భూములను బలవంతంగా గుంజుకుంటున్నారని రైతులు తనకు లేఖ ఇచ్చారని తెలిపారు. రైతులు ఎవ్వరు కూడా బాధపడవద్దని... ఆ బాధిత రైతుల పక్షాన అవసరం అయితే అసెంబ్లీలో కొట్లాడుతానని ధైర్యం కల్పించారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని హరీశ్‌రావు కోరారు.

## బాజిరెడ్డిని గెలిపిస్తే ప్రజాగొంతుక అవుతారు

**జగిత్యాల, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారం నమ్మి ప్రజలు ఓట్లు వేసి గెలిపించారని, నిజస్వరూపం తెలియడంతో ఇప్పుడు చింతిస్తున్నారని రాజ్యసభ సభ్యుడు సురేష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఓడిపోవడపై దేశంలో చర్చ జరుగుతున్నదని సురేష్ రెడ్డి అన్నారు. సోమవారం జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వం లేదని ప్రజలు బాధపడుతున్నారని, కెసిఆర్ ఉండివుంటే ఇలా జరిగేది కాదని అనుకుంటున్నారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఢిల్లీలో తెలంగాణ వాదం వినిపించడానికి నిజామాబాద్ ఎంపీగా బాజిరెడ్డి గోవర్దన్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు.మోదీ రాక ముందు దేశంలో అప్పు రూ.63 లక్షల కోట్లు ఉంటే బీజేపీ వచ్చాక రూ.163 లక్షల కోట్లు అప్పు అయిందన్నారు. అయినా దేశం పేదరికంలో 104వ స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదాని, అంబానీ చేతుల్లో దేశ ఆర్థిక వ్యవస్థ ఉందన్నారు. మాట మీద ఉండే నాయకుడు బాజిరెడ్డి. ఎంపీ అరవింద్ నిజామబాద్ అభివృద్ధిపై పార్లమెంట్‌లో ఎన్నిసార్లు మాట్లాడారో చెప్పాలన్నారు. పసుపు బోర్డుపై బిల్లు పెట్టామని, వచ్చే జూన్‌లో రాజ్యసభలో చర్చ జరుగుతుందన్నారు. ప్రజలు ఆలోచన చేసి బీఆర్ఎస్ గెలిపించాలన్నారు.

## బిఆర్‌ఎస్‌కు మరో నేత రాజీనామా

- కాంగ్రెస్ కండువా కప్పకున్న మాజీ ఎమ్మెల్యే
- సిఎం రేవంత్ సమక్షంలో రాథోడ్ బాపురావ్ చేరిక

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

సార్వత్రిక పార్లమెంట్ ఎన్నికలకు ముందు అధికార కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఇంఛార్జి మంత్రి సీతక్క విస్తృతంగా పర్యటిస్తూ కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటిస్తూ కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ముందుకు సాగుతున్నారు. మంత్రి సీతక్క అధ్వర్యంలో ఇటీవలే సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే తరహాలో జిల్లాలో వివిధ పార్టీల నాయకులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, మున్సిపల్ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంత్రి సీతక్క ఆధ్వర్యంలో చేరికల పరంపర పెరిగింది. బోథ్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ తాజాగా సోమవారం సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కొనసాగిన బాపురావ్ ముందుగా కాంగ్రెస్ పార్టీలో చేరి వెనువెంటనే బీజేపీలోకి మారారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో ఆ తరువాత ఎంపి టికెట్ కోసం ప్రయత్నం చేశారు. ఎంపి టికెట్ సైతం గోడం నగేష్ కు కేటాయించడంతో బిజెపిలో ఎలాంటి ఆదరణ లేకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ గూటికి చేరారు. మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్, నిర్మల్ డీసీసీ అధ్యక్షుడు కుచాడి శ్రీహరిరావ్ సమక్షంలో ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ సైతం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు పలువురు కౌన్సిలర్లు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు కొనసాగడంతో పార్టీలో మంచి జోష్ కనిపిస్తోంది. అనుకున్న స్థాయిలో పార్లమెంటు ఎన్నికల్లో అధిక సీట్లు గెలుపొందే దిశగా కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి సీతక్క చక్రం తిప్పుతున్నారు. నిర్మల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సైతం సైలెంట్ గానే ఉన్నారు. సిర్పూర్ (టి) మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేరిక తర్వాత ఆయన జానారెడ్డి తో చర్చలు జరిపి పార్టీలో చేరేందుకు సిద్ధంకాగా.. నిర్మల్ డిసిసి అధ్యక్షుడు శ్రీహరిరావ్ తన అనుచరులు కాంగ్రెస్ పార్టీలో ఇంద్రకరణ్ రెడ్డిని చేర్చుకోవద్దంటూ ఆందోళనలు చేశారు. కాంగ్రెస్ హై కమాండ్ దృష్టికి తీసుకెళ్లారు. అప్పటినుండి మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చేరికకు గ్యాప్ వచ్చింది. ఆదిలాబాద్ పార్లమెంటు పరిధిలో ముధోల్, నిర్మల్, ఆదిలాబాద్, సిర్పూర్(టి) నాలుగు నియోజకవర్గాల్లో బిజెపి అసెంబ్లీ ఎన్నికల్లో 4 స్థానాలు కైవసం చేసుకోగా.. బిఆర్ఎస్ 2స్థానాలు, కాంగ్రెస్ ఒక స్థానంలో నిలిచింది. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపిని డి కొట్టడానికి, ఆదిలాబాద్ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆత్రం సుగుణ గెలుపు కోసం మంత్రి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ఉమ్మడి జిల్లాలో చక్రం తిప్పుతు కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు చేపడుతూ పార్టీని బలోపేతం చేస్తున్నారు. మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవింద్ రెడ్డి లు సైతం నేడో రేపు కాంగ్రెస్‌లో చేరే అవకాశాలు ఉన్నాయి.

## ఫోన్ ట్యాపింగ్‌లో దోబూచులాట

- వెంకట్రామిరెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయరు
- మెదక్ ఎంపి అభ్యర్థి రఘునందన్ రావు

**మెదక్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

ఫోన్ ట్యాపింగ్ కేసుపై బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కేసులో నిందితుడు రాధా కిషన్ రావు ఇచ్చిన ఆధారాల ప్రకారం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డిపై కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం వెంకట్రామిరెడ్డి రెడ్డి డబ్బులు పంపినట్టు పోలీసుల విచారణలో రాధాకిషన్ రావు చెప్పారని అన్నారు. అయినా వెంకట్రామిరెడ్డిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బంధువు కాబట్టి వెంకట్రామిరెడ్డిపై కేసు నమోదు చేయడం లేదా? అని ప్రశ్నించారు. అలాగే రూ.14 కోట్ల బెదిరింపులకు పాల్పడి వసూలు చేసుకున్న ఎమ్మెల్సీ కవితపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు కేసు నమోదు చేయడం లేదని ప్రశ్నించారు. శరత్ చంద్రారెడ్డిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఎమ్మెల్సీ కవితపై పోలీసులు సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ రెండు ఒకటేనని ఆరోపించిన ఆయన.. భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలవకుండా అడ్డుకోవాలని ఆ రెండు పార్టీలు కలిసి పనిచేస్తున్నాయని మండిపడ్డారు.

## పసుపుబోర్డు పేరుతో బిజెపి నాటకాలు

- ఐదేళ్లయినా తేలేక పోయిన ఎంపి అర్వింద్
- రైతుల పట్ల కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉంది
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శలు

**నిజామాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

నిజామాబాద్‌లో పసుపు బోర్డుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి స్పష్టం చేశారు. బిజెపి ఐదేళ్లుగా బోర్డు పేరుతో రాజకీయం చేస్తూనే ఉందన్నారు. దేశంలో బిజెపి అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీని సక్రమంగా నెరవేర్చి, పసుపురైతులను ఆదుకోలేదని అన్నారు. సోమవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విరుచుకుపడ్డారు. ఐదు రోజుల్లో పసుపు బోర్డు తెస్తానని చెప్పిన అర్వింద్ ఐదు సంవత్సరాలు గడిచినా బోర్డ్ తేలేదని విమర్శించారు. రుణమాఫీ, పసుపు బోర్డ్, చెక్కర కర్మాగారం ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ నిజామాబాద్ రూరల్‌ను అభివృద్ధి చేయలేదని వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ మే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు.కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని.. ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ప్రభుత్వం.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతులను రెచ్చగొట్టేందుకు సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని.. రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదన్నారు. బీఆర్ఎస్ నాయకులు లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పేదల పక్షపాతి అని.. వారి సంక్షేమం కోసం ఎన్ని విధాలైనా కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడుతుందని జీవన్ రెడ్డి వెల్లడించారు. వేసవికాలంలో వర్షాలు పడటం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుపిస్తున్నారన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని.. వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని జీవన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## పసుపు ధరలు పెరుగడంతో రైతుల ఆనందం

**నిజామాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

పసుపు రైతులకు మంచి రోజులు వచ్చాయి. నిజామాబాద్ మార్కెట్‌లో రికార్డు స్థాయిలో పసుపు ధర పలికింది. క్వింటాల్ పసుపు ధర రూ.20 వేలు దాటింది. గురువారం రైతు మల్లయ్య క్వింటాల్ పసుపును రూ.20,150కు అమ్మాడు. దాదాపు 13 ఏళ్ళ తర్వాత పసుపు ధర రూ.16వేల దాటింది. 2011లో ఆల్ టైం రికార్డు ధర రూ.16,166 కాగా.. ఈరోజు ఆ దాన్ని బ్రేక్ చేస్తూ క్వింటాల్ పసుపు రూ.20వేలు పలికింది. కాగా.. ఈసీజన్‌లో పసుపు ధర రూ.20వేలు దాటుతోందంటూ గత కొన్నాళ్లుగా బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ చెబుతున్న మాట ఈరోజు నిజమైంది. పసుపు ధర భారీగా పలకడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బిఆర్‌ఎస్‌కు వరుస షాక్‌లు

- కాంగ్రెస్ కాతాలో కామారెడ్డి మున్సిపాలిటీ
- ఛైర్‌పర్సన్‌గా గడ్డం ఇందుప్రియ ఎన్నిక

**కామారెడ్డి, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో బీఆర్ఎస్‌కు వరుస షాక్‌లు తగులుతున్నాయి. ఓ వైపు సీనియర్లు పార్టీని వీడుతుంటే.. మరోవైపు స్థానిక సంస్థల్లో ఆ పార్టీ మరింత బలహీనపడుతుంది. తాజాగా కామారెడ్డి బీఆర్ఎస్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ నిట్టు జాహ్నవిపై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఆమె ఛైర్ పర్సన్ పదవి కోల్పోయారు. కామారెడ్డి కొత్త మున్సిపల్ ఛైర్ పర్సన్‌గా కాంగ్రెస్ కౌన్సిలర్ గడ్డం ఇందుప్రియ ఎన్నికయ్యారు. మున్సిపల్ చైర్ పర్సన్ జాహ్నవిపై సొంత పార్టీ కౌన్సిలర్లే తిరుగుబాటు చేశారు. అవిశ్వాసానికి పరోక్షంగా 9 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు సహకరించారు. మొత్తం 49 మంది కౌన్సిలర్లకు గానూ, కాంగ్రెస్‌కు 27, టీఆర్ఎస్‌కు 16, బీజేపీకి ఆరుగురు ఉన్నారు. అవిశ్వాస తీర్మానం సమయంలో కోరం సరిపోక పోవడంతో కాంగ్రెస్ కు అనుకూలంగా 9మంది బీఆర్ఎస్ కౌన్సిలర్లు హాజరయ్యారు. బీఆర్ఎస్‌పై అసంతృప్తితో ఉన్న ఈ 9మంది కౌన్సిలర్లు ప్రత్యేక క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరయ్యారు. బలపరీక్షలో జాహ్నవిని ఓడించడానికి ముందుగానే స్కెచ్ వేయగా.. వీరికి బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేత అండగా నిలిచినట్లు తెలుస్తోంది. అవిశ్వాసానికి అనుకూలంగా 27 మంది చేతులు ఎత్తడంతో తీర్మానం నెగ్గింది. దీంతో కొత్త ఛైర్మన్‌గా గడ్డం ఇందుప్రియను ఎన్నుకున్నారు. బీజేపీ కౌన్సిలర్లు సమావేశానికి హాజరుకాలేదు. ఇందుప్రియ కామారెడ్డి 8వ వార్డు కౌన్సిలర్‌గా ఉన్నారు. ఆమె అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఛైర్‌పర్సన్‌పై అవిశ్వాసం నెగ్గడంతో కాంగ్రెస్ కార్యకర్తలు మున్సిపల్ కార్యాలయం బయట టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.

## మధుయాష్కీకి మాతృవియోగం

- సంతాపం తెలిపిన సిఎం రేవంత్

**హైదరాబాద్, ఏప్రిల్15(పీపుల్స్ మోటివేషన్) :**

నిజామాబాద్ మాజీ ఎంపి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మధుయాష్కీ గౌడ్ తల్లి అనసూయమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆమె మృతి పట్ల ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ ఆమె కన్నుమూశారు. మధుయాష్కీకి, ఆయన కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి కుటుంబానికి మనో ధైర్యం కల్పించాలని ఆ భగవంతుని ప్రార్థించారు. కాగా, మధుయాష్కిని పలువురు పరామర్శించి ఓదార్చారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation



## అమర్‌సింగ్ చంకీలకు మంచి స్పందన

ప్రముఖ పంజాబీ గాయకుడు అమర్ సింగ్ చంకీల 27 ఏళ్ల వయసులోనే హత్యకు గురైన సంగతి తెలిసిందే! ఆయన జీవితం ఆధారంగా 'అమర్‌సింగ్ చంకీల'చిత్రాన్ని తెరకెక్కించారు. ఇంతియాజ్ అలీ దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటుడు దిల్జిత్ దొసాంజ్, పరిణీతి చోప్రాప్రధాన పాత్రధారులు. ఏప్రిల్ 12న నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం విశేష ఆదరణ పొందుతోంది. ఈ చిత్రంలో ఆమె పోషించిన అమర్‌జోత్ కౌర్ పాత్రకు వస్తున్న స్పందన గురించి పరిణీతి స్పందించారు. అమర్ సింగ్ చంకీల' చిత్రానికి ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. ఆనందంతో కన్నీళ్లు ఆగడం లేదు. పరిణీతి ఈజ్ బ్యాక్.. అనే మాటలు చాలా గట్టిగా వినిపిస్తున్నాయి. ఇంత స్పందన నేను ఊహించలేదు. అవును.. నేను తిరిగొచ్చేశా. ఎక్కడికీ వెళ్లను. సినీ ప్రేమికులు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు మనసు నిండిపోయింది' ప్రియాంక చోప్రా సోదరిగా బాలీవుడ్‌లో అడుగుపెట్టిన నటి పరిణీతి చోప్రా 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'శుద్ధ్ దేశీ రొమాన్స్' , 'ఇషక్ జాదే', 'దావత్ ఏ ఇష్క్', 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా నటించి అలరించారు. ఆప్ యువ నాయకుడు రాఘవ్ చద్దాను గతేడాది ఆమె వివాహం చేసుకొన్నారు. పెళ్లి తర్వాత సినిమాలకు స్వస్తి చెబుతారని అంతా భావించారు. కానీ తాజా పోస్ట్‌తో ఆ ఆ ఊహాగానాలకు చెక్ పెట్టారు.

## వేడుకగా శంకర్ కుమార్తె వివాహం



ప్రముఖ దర్శకుడు శంకర్ పెద్ద కుమార్తె ఐశ్వర్య వివాహం వేడుకగా జరిగింది. అసిస్టెంట్ డైరెక్టర్ తరుణ్ కార్తీక్ తో సోమవారం ఉదయం ఆమె ఏడడుగులు వేశారు. చెన్నైలో ప్రముఖ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఈ వివాహ వేడుకలో ఇరు కుటుంబాలు, సినీ ప్రముఖులు సందడి చేశారు. కమల్‌హాసన్, రజనీకాంత్, నయనతార – విఘ్నేశ్ శివన్ దంపతులు, సూర్య, కార్తి, నరేశ్ తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన పలు ఫొటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. కొత్త జంటకు నెటిజన్లు అభినందనలు తెలుపుతున్నారు. వైద్యురాలైన ఐశ్వర్యకు ఇది రెండో వివాహం. 2021లో క్రికెటర్ రోహిత్‌తో ఆమె వివాహం జరిగింది. పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకున్నారు. రోహిత్‌పై వచ్చిన పలు ఆరోపణల కారణంగానే ఆమె విడిపోయినట్లు కోలీవుడ్ వర్గాల్లో ప్రచారం సాగింది. తరుణ్ కార్తీక్.. శంకర్ సినిమాలకూ సహాయ దర్శకుడిగా పని చేస్తున్నారు. శంకర్ ప్రస్తుతం రెండు పాన్ ఇండియా చిత్రాలతో బిజీగా ఉన్నారు. కమల్ హాసన్ హీరోగా తెరకెక్కుతోన్న 'భారతీయుడు 2' జూన్‌లో విడుదల కానుంది. రామ్‌చరణ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'గేమ్ ఛేంజర్' సెప్టెంబర్, అక్టోబర్‌లో ప్రేక్షకుల ముందుకురానుంది.




## సీతా కళ్యాణ వైభోగమే' 26న విడుదల

సుమన్ తేజ్ , గరీమ చౌహన్ హీరో హీరోయిన్లుగా డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ పతాకంపై సతీష్ పరమవేద దర్శకత్వంలో రాచాల యుగంధర్ నిర్మిస్తున్న చిత్రం 'సీతా కళ్యాణ వైభోగమే'. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 26న భారీ ఎత్తున విడుదల చేయనున్నారు. ఈ మేరకు చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. హీరో హీరోయిన్లు, దర్శక నిర్మాతలు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా మీడియాకు చిత్ర విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా హీరో సుమన్ తేజ్ మాట్లాడుతూ.. కొత్త హీరోని నమ్మి సినిమా తీయడం అంత ఈజీ కాదు. మా మీద నమ్మకంతో చిత్రాన్ని తీసిన నిర్మాత రాచాల యుగంధర్‌కి థాంక్స్. గరీమ చౌహాన్ చక్కగా నటించారు. మా దర్శకుడు సతీష్ గారు అన్ని అంశాలను కలగలపి మంచి కమర్షియల్ సినిమాను తీశారు. గగన్ విహారి చాలా వైల్డ్‌గా నటించారు. సంగీతం, కెమెరా వర్క్ అద్భుతంగా ఉంటుంది. మా ఫ్యాషన్ పార్ట్నర్స్ అయిన నీరుస్‌కు థాంక్స్. మా చిత్రాన్ని ఆడియెన్స్ ఆదరించాలని కోరారు. హీరోయిన్ గరీమ చౌహాన్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులు ఇస్తున్న ప్రేమకు థాంక్స్. నాకు ఇదే మొదటి చిత్రం. ఇక్కడ అందరూ నన్ను ప్రోత్సహిస్తున్నారు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక నిర్మాతలకు థాంక్స్. మహిళలకు తగిన ప్రాధాన్యం, గౌరవం ఇవ్వాలని చెప్పే సినిమా ఇది. మా మూవీని చూసి అందరూ ఆదరించండని అన్నారు. నటుడు గగన్ విహారి మాట్లాడుతూ.. ధర్మపురితో హీరోగా నాకు మంచి పేరు వచ్చింది. దర్శకుడు సతీష్ గారు సీతా కళ్యాణ వైభోగమే కథ చెప్పారు. టైటిల్ వింటేనే ఎంతో హాయిగా అనిపించింది. రాముడు, సీత అనే కాన్సెప్ట్‌తోనే ఈ చిత్రాన్ని తీశారు. ఇందులో నేను చాలా వైల్డ్‌గా కనిపిస్తాను. మా చిత్రాన్ని ప్రేక్షకులు చూసి సక్సెస్ చేయాలని అన్నారు.

## 18న వస్తోన్న పొట్టేల్ సినిమా

మల్లేశం, వకీల్‌సాబ్, మ్యాస్ట్రో వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్' యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, పాటలు తెగ ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి చిత్రయూనిట్ టీజర్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ సినిమా టీజర్‌ను శ్రీరామ నవమి కానుకగా ఏప్రిల్ 18న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.




Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com